Regd No. N. 45 / M. 3813

విడిపత్రిక ౦-౧-౬

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

107487

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ ● చిత్రభాను శ్రావణ శు॥ ౮ (౧౪-౧౧-౧౩౫౧ ఫ.) గురువారము ● సంచిక ౩౧

దేశమంతట నుమరికొన్ని అల్లరులు

విధ్వంసక్రియలు

నాగపూరులో ఆగస్టు౧౩వతారీకున రైల్వే ఆస్తులు, టెలిఫోను, టెలిగ్రాపుతీగలు ధ్వంసము చేయబడినవి. వానిని త్వరలోతీగలను బాగుచేసిరి. స్టేషనుకద్ద బియ్యము రైల్వేగిడ్డంగు తెరచి ధాన్యమునులూటీచేసిరి, కరాచీలో ఆగస్టు౧౩వ తారీకున ట్రాములను, బస్సులను తగుల బెట్టిరి. టపాపెట్టెలనుపాడుచేసిరి.

ఒక తమాషా

బొంబాయినగరంలో ఒకచిత్రముజరిగెనట. అల్లరులకల్లనగరంలో చిత్తపేరుకోవియుండగా మిలిటరీవారలు చిత్తయున్న చోట్లకు దగ్గరకుండి చెట్లవారలకు అచిత్త లేకుండచేసిరని పెట్టుట కొన్ని సందర్భాలలోజరిగినట్లు బొంబాయిసెంటినల్ పత్రికలో ఒకవార్త.

ఆగస్టు౧౩వతారీకున బొంబాయిలో భూలేశ్వర ప్రాంతములో ఒకగుంపు కొందరిని అరెస్టు చేయుచుండినపోలీసులను అటంకపరచగా పోలీసులుఆగుంపుపైతుపాకులను ప్రేల్చవలసివచ్చి నది. తర్వాత మిలిటరీవారలు ఆగుంపుపైతుపాకుల ను ప్రేల్చిరి.

ఇదేరోజు కాన్పూరులో మిల్లు పనివారలు పనిగారాలేదు-అహ్మదాబాదు ప్రతిమిల్లులోప నివారలును షోలాపూరున్ను ఫాక్టరింగుమిల్లుపని వారలను ౧౧వతేదిరాత్రిపనులువదలిపెట్టి గుంపులుగాచేరిఅల్లరులనుచేయుచుండగా పోలీసుల లాఠీలతో తరుమగొట్టిరి.

అడ్వోకేటుజనరలు రాజీనామా

బీహారుప్రభుత్వపు అడ్వొకేటు జనరలుఅగు బలదేవసహాయిగారు తమపదవికి రాజీనామా నొసగినారు.

మరణదండన

సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు ఆగస్టు౧౩వతారీకున ఒకక్రొత్త అసాధారణాజ్ఞను జారీచేసినారు-ప్రభుత్వముయొక్క గాని రైల్వేవారి యొక్క గానిభవనములకు గాని బండ్లకు గాని, యంత్రములకు గానియుఏకేటికి గాని నిప్పంటించుటకు బెట్టిన ష్టపరచువారలకు మరణదండనగాని కొరడాదెబ్బలను గాని విధించవచ్చునని ఆయాజ్ఞ తెలుపుచున్నది-దొంగతనముదోపిడిచర్యల విషయంలో కూడ మరణదండనవిధించవచ్చునని తెలుపబడినది-ప్రభుత్వోద్యోగులుపనులకు అటంకములుకలిగించువారలను ఇతరశిక్షలతోకూడ కొరడాదెబ్బలకు విధించవచ్చునని ఆయాజ్ఞలోనున్నది-

ముజఫర్పూరులో పోలీసులకు దెబ్బలు

ముజఫర్పూరులో ఆగస్టు౧౩వతేదిన ఒకచోట కొందరుపోలీసులపై ఇటుకలనువిసిరిరి-అందుచే కొందరుపోలీసులకు గాయాలు తగిలినవి-అక్కడి తీరుసైదాబాదును పోలీసులు తమ అధీనములో నుంచుకొనియున్నారు-

కొరడాదెబ్బల ఆజ్ఞ

అల్లరిచేసినవానిగాని, బుద్ధిపూర్వకముగా ఎవరినైన అపద్దకరమైన ఆయుధముతో గాయపరచినవానిగాని నిరూపితుడైనవానినిగాని కొరడాదెబ్బలతో కొట్టునట్లు శిక్ష విధించవచ్చునని బొంబాయి ప్రభుత్వమువారు ఆగస్టు ౧౧వతేదిన ఒక క్రొత్తఆజ్ఞలు చేసినారు-ఆగస్టు౧౧వతేదిన బొంబాయినగరంలో అనేకచోటుల పోలీసువారలును, మిలిటరీవారలును అల్లరిగుంపులపై తుపాకులను ప్రేల్చవలసివచ్చెను-

నాసిక్‌లో ఆగస్టు౧౩వతేదిన కొందరుపోలీసులు కొందరుఖైదీలను తీసికొనిపోవుచుండగా ఒక పెద్దగుంపు అడ్డగించి పోలీసులపైరాళ్లురువ్వి పోలీసులచేతులనుండి ఆయుధాలను తీసికొనుటకై యత్నించెను అప్పుడుఆపోలీసులవెంటనున్న అధికారి గుంపుపై తుపాకులను ప్రేల్పించెను-గుంపుచెదరిపోయెను- అంతకుపూర్వము ఒకగుంపు పంచాయతీలో పోలీసు కొపలావానిపెట్టెను తగులబెట్టెను-

ఆగస్టు౧౧వతారీకున పూనాలో పెద్దగుంపులు ఆపుపోలీసుఠాణాలలోదూరి అక్కడినామానుపగులగొట్టి రికార్డులనుతీసికొనిపోయెను- ఒకచోటఒకపోలీసుఅధికారి రివాల్వరును ప్రేల్చెను-అల్లరిమూకవారలు రోడ్లకడ్డము గాను ...

తగులబెట్టిరి, టెలిఫోను,టెలిగ్రాపుతీగలను కొన్నిచోట్లత్రెంచివేసిరి-అనేకములైన బస్సులపై రాళ్లురువ్వుటచే బస్సులనడుపుటకాలేకపోయినవి-ఆరోజుసాయంకాలముగుమందువరకి అంతకుపూర్వము అల్లరులులేనిచోటకూడ అల్లరులువ్యాపించినవి-గుంపులను చెదరగొట్టుటకు పోలీసులులాఠీలనుప్రయోగించిరి-ఆరు పోలీసుచౌకీలలో గుంపులుదూరి సామానులను,పత్రాలను ధ్వంసము చేసెను కొత్వాల్‌చావిడిలో చౌకీని తగులబెట్ట యత్నించగా అక్కడిపోలీసుఅధికారి రివాల్వరు ప్రేల్చి గుంపునుతరిమివేసెను-

నాగపూరులో ౧౩వతారీకుఉదయము ప్రభాత్‌భేరిని చెదరగొట్టుటకై పోలీసులుతుపాకులనుప్రేల్చిరి- కాటోలు స్టేషనును ధ్వ టెలిగ్రాపుతీగలను ౧౧వతారీకు ఉదయము త్రెంచివేసిరి-

వర్ధాలో కాల్పులు

ఆగస్టు౧౧వతారీకున వర్ధాలో గాంధిచౌకులో ఒకసభజరిపితీరుటకు పోలీసులు కరారు చేసి తుపాకిగుండ్లనుప్రయోగించిరి-పోలీసుకాని స్టేషనుమీదపడిన రాళ్లచే గాయపడిరి-లాఠీప్రయోగమునిరర్థకమైనందున తుపాకులుకాల్చబడినవి.

భవనాలను తగులబెట్టుట

ఆగస్టు౧౧వతారీకున క్వీన్సురోడ్డులో రైల్వే క్లియరింగు అకౌంట్సుకార్యాలయము తగులబెట్ట బడినది-టౌనుహాలు, ఇన్కంటాక్సుఆఫీసు తగుల బెట్టబడినవి-టౌనుహాలు దహనముచే అనేకలక్షల నష్టమువచ్చినది-పోలీసు మిలిటరీవారు అశ్రు రత్నవాయువులు పలుమారుతుపాకులను ప్రేల్చవలసివచ్చెను-ఒక సబిన్స్పెక్టరు చంపివేయబడెను-అయిదుగురికంటెఎక్కువమంది ఎక్కడగాని కలిసినడువరాదనియు రాత్రివేళలం ఢిల్లీనగరంలో సంచారముచేయరాదనియు ఆజ్ఞలుచేయబడినవి.

... వద్దపెద్దగుంపుపైపోలీసులు తుపాకులను ప్రేల్చవలసివచ్చెను.

ప్రాత ఢిల్లీనగరములో వ్యాపారస్థలమగు చాందిని చౌకులో ఆగస్టు౧౧వతేదిన సంచారములేకుండెను. పోలీసులనుబ్రిటిషుసేనలును మాత్రమే యుండెను-మునిసిపల్ ఆఫీసు తగులబెట్టబడెను అక్కడి రికార్డులలో చాలభాగమున్ను, నగదున్ను సురక్షితముగ అక్కడినుండి మరొకచోటికి మార్చబడినవి

టపాభాగాల లూటీ

కాన్పూరులో ఆగస్టు౧౧వతేదిఉదయం రెండుటపాభాగాలలోని లూటీచేయబడెను-నారాయణగంజులో పోలీసులపైగుంపు పడుటచేపోలీసులు కాల్పులుచేయవలసివచ్చెను-మురాదాబాదులో ఇదేరోజుఒకపోలీసుగుంపుపై ఒక అల్లరిమూక తుపాకులను ప్రేల్చవలసివచ్చెను-అగ్రాలోహాలులో ఇదేరోజుజేబునాయకుల అరెస్టు అనుమతిని తెల్లడించుటకు కూడినకొందరివిద్యార్థులపై పోలీసులుతుపాకులను ప్రేల్చిరి,

కరాచిలో ౧౧వతేదిన ఉదయం ఒక విద్యార్థుల ఊరేగింపు నాపబోయినపోలీసు పార్టీపైగుంపులు రాళ్లురువ్వుటచే పోలీసులు తుపాకులను ప్రేల్చిరి-అందుచే ౪మందిగాయపడిరి,

పాట్నాలో ౧౧వతేది మధ్యాహ్నము౨౦౦౦మందిగుంపు పాట్నాప్రభుత్వపు సెక్రటేరియటు గేటులనపగులగొట్టబోయెను- ...గంటలసేపు

గుంపును నెమ్మదిమాటలతోపంపించయత్నించిన అధికారులు విఫలులైపోలీసులచే తరిమివేయించవలసివచ్చెను-అదియు వ్యర్థమయ్యెను-అందుపై తుపాకులుకాల్పించిరి. అదికూడ నిష్ఫలమయ్యెను- ఇంకనుఎక్కువసార్లు కాల్చవలసివచ్చెను-గుంపుచెదరిపోయెను-

ఢాకాలో ఉర్దూ బాలికా కళాశాలను పికెటుచేయుచున్నవిద్యార్థులనుకూడపోలీసులులాఠీలచే చెదరగొట్టవలసివచ్చెను-

ఆగస్టు౧౧వతేదిన పూనాలో లక్ష్మిరోడ్డులో కొన్ని షాపుల ముందు టెలిగ్రాఫ్ టెలిఫోను తీగలను ధ్వంసముచేయుచున్నఒక గుంపును తరుముటకుపోయినపోలీసులపై రాళ్లు రువ్వబడగా మిలిటరీవారువచ్చి తుపాకులనుకాల్చితరిమివేసిరి- ఇదేరోజుఅహమ్మదాబాదులో ఒకగుంపుపైకూడపోలీసులు తుపాకులనుకాల్చి చెదరగొట్టవలసివచ్చెను- ఒకటపాఫీసు ఒకకారును ఒకలారీని తగులబెట్టిరి- ఒకపోలీసుస్టేషనుమీద పడినగుంపును తుపాకుల కాల్పులతో తరుమగొట్టిరి- తంతితీగలు, ఏ-ఆర్-పి-ఏర్పాట్లు, పోలీసు ... ధ్వంసముచేయబడెను-

పత్రికవాని అరెస్టు

బొంబాయి ఆగస్టు ౧౨.

పూనాలో కాంగ్రెసుపత్రికయగు "లోకశక్తి"అనుదాని మేనేజింగు డైరెక్టరుఅగు ... గారిని ఆగస్టు౧౧వతారీకున సర్దారు గృహములో అరెస్టుచేసినారు.

రాజకోటలో

రాజకోట ఆగస్టు౧౩-

ఇక్కడ ౧౫మందిఅరెస్టు చేయబడినారు-వారిలోఅనేకులు విద్యార్థులైయున్నారు-కొందరువిద్యార్థినులుకూడ బంధితులైనారు- నేడుపికెటింగుజరిగినప్రిన్సిపల్ ఆఫీసువద్ద పికెటర్లు పనిపోనీకుండ పోలీసులుచుట్టుముట్టడి చేసి కాపలాకాసిరి-

తంజావూరులో లాఠీప్రయోగము

తంజావూరులో ఆగస్టు౧౨వతేదిన ఒకబహిరంగసభలో దానిఅధ్యక్షునుప్రభుత్వ కఠినవిధానమునునిరసించుచుపన్యసించెను. ౩౦౦౦మంది జనులందుహాజరైయున్న ... జిల్లాపోలీసుఅధికారి ౧౨౦ మందిసాయుధపోలీసులతోవచ్చిరి-సభాధ్యక్షునికి సభను చెదరిపొమ్మనికోరుటకు సబ్‌మేజిస్ట్రేటుఆజ్ఞనిచ్చెను-అధ్యక్షుడుకోరిన ఆయుదునిమిషాల వ్యవధియియక పోలీసులలాఠీప్రయోగముచేసి సభను చెదరగొట్టిరి-

తిరుపూరులో హర్తాలు

తిరుపూరులో ఆగస్టు౧౧వతారీకునజరిగిన హర్తాలులో కాఫీహోటళ్ళు మంగలిదుకాణాలు కూడా చాలవేపటివరకు మూయబడియుండినవి రెండుపెద్దఊరేగింపులు కాంగ్రెసు నినాదాలతోతిరిగినవి-

నెల్లూరులో విద్యార్థులసమ్మె

నెల్లూరులో ఆగస్టు౧౧వతారీకునుండి కాలేజివిద్యార్థులసమ్మెజరుగుచు ౧౨వతారీకున కాలేజిలోని ౪౦౧ మందివిద్యార్థులకుగాను ౫౦ మందియు హైస్కూలులోని ౧౨౦౦ మంది విద్యార్థులకుగాను ౫౦మందియుహాజరైరి-ఇపట్ట

మెయికాఫ్రదేశమును రష్యనుసేనలు వీడుట

సాలమన్‌ద్వీపులలో అమెరికావారి విజయములు

ఆగస్టు ౧౪,౧౫ ౧౬ తేదులలో అనేకకేంద్రములనుండి వచ్చినయుద్ధవార్తలిక్కడ సంక్షేపముగా తెలుపబడుచున్నవి-

చైనాలో

చైనాలోతూర్పుచేకియాంగు రాష్ట్రములో జపానీయులు శత్రుముఖముగా రెండువైపులనుండిపోటుప్రారంభించినారు- ఒకవైపుగా వచ్చినసేనలు చైనీయులు త్రింగ్‌తీన్ వద్దఓడించగా ఆ విజేతలన్నముఖముగా పూనతీరము నకు పోవుచున్నారు- ఇంకొకవైపుగా వచ్చిన జపానీయసేనలనుమూడాంగ్‌కు తూర్పుననున్నపుడు చైనీయులు ప్రతిఘటించుచున్నారు-

కియాన్సిరాష్ట్రములో లిచ్వాను వైపై చైనీయులు చేయుచున్న పోటుసడలిపోగా నాంచాన్సనుండివచ్చిన క్రొత్తజపానీయసేనలను తుప్పియా నుండివచ్చిన క్రొత్తజపానీయసేనలును ఉత్తరమునుండియు తూర్పునుండియు దెబ్బలను తీయుచున్నవి- ఇప్పుడులిం చ్వానగరమునకు ఈశాన్యమునవుండు హూనాన్ పట్టణమువద్దను, లించ్వానకువాయువ్యముగా పూరదివద్దను కొండల మధ్య "తీయాన్‌హిల్"అను గుట్టవద్ద పోరాటములుజరుగుచున్నవి-

పసిఫిక్ప్రాంతము

పసిఫిక్ప్రాంతములో సాలమన్ దీవులలో అమెరికా సంయుక్తరాష్ట్రపుసేనలు దిగి పట్టుకొన్నప్రదేశములను స్థిరపరచుకొనుచున్నారు- కొన్నిదీవులనుసేనలాక్రమించినటు కొందరు ఊహించుచున్నారు- ఒకదీవిలోజపానీయు విమానాశ్రయమునకు లక్షణాలు కానవచ్చినవి- పూర్తిగా ఈసేనలు ఆ దీవులలోనున్న జపానీయులు వెనుకకు కొట్టివేయబడుచున్నారట- అమెరికావారి సేనలకు సంబంధించిన విమానములును ఇతరప్రదేశములయందలి మిత్రమండలివారి విమానములును జపానువారి విమానాశ్రయముల మీదను శత్రువులకళము నుండు పార్బరులలోని నావలమీదను దెబ్బలను తీయుచున్నవి- అమెరికావారి యుద్ధనౌకలు సాలమన్‌దీవులలోని అమెరికనుసేనలకు యుద్ధసామగ్రిని సహాయమును శత్రుబాధకలుగకుండ చేయునట్లు రక్షణచేయుచున్నవి-

న్యూగినీలోని కోకోడా ప్రాంతములో జపానీయసేనలు క్రొత్తగాతమకుచేరిన బలములతోకలిసి ఆస్ట్రేలియామిత్రమండలి వారిసేనలపై ఒత్తిడి చేయుచుయున్నవి-

తైమూరుదీవిలో ఆస్ట్రేలియామిత్రసేనలు జపానీయసేనలను ప్రతిఘటించుచు నిలిచియున్నవి- తైమూరుకాగ్నేయతీరముపై ఆస్ట్రేలియామిత్రమండలి వారివిమానములుదాడులనుచేసినవి- జపానీయుల అనుదరోక్కుటకు సైమూరుసందలిమిత్రమండలి సేనలాయత్తపరచబడుచున్నవి-

ఇంతవరకుఆస్ట్రేలియాకు ఈశాన్యమున జరుగుచుండిన ఆస్ట్రేలియామిత్రమండలివిమానాలదాడి ఇప్పుడు రాబౌల్, న్యూగినీవద్ద ఉంచబడియున్న జపాను నౌకలపైకి మార్చబడినది-ఆయుదు రాళ్ళుపేలినాయుడు

... ౧ముల్లోని తక్కినచోట్లనుఇట్లే బడిపిల్లలసమ్మె యున్నది-

పోలీసువారలను బాధించుట

ఆగస్టు౧౩వతారీకువాటి సాయం కాలానికి బాల్లాపూరులో పరిస్థితి భయంకరమయ్యెను- ఒక రిద్దరుపోలీసువారలను బాధపెట్టిరి, కానిరుకను పోలీసులును సివిల్ గార్డులును పరిస్థితినిశక్యపరచుకొనిరి-

అల్లరిమూకనుసాగుచున్న కోతుపాకి కాల్పు అవసరము రాలేదని జిల్లామేజిస్ట్రేటు ప్రకటన చేసినాడు-

మున్సిఫ్‌కోర్టుపైదాడి

తంజావూరుజిల్లాలోని తిరువారూరులో ఆగస్టు ౧౨వతారీకు ఉదయమునందు మున్సిఫ్‌కోర్టుపైనను సబ్‌రిజిస్ట్రారుఆఫీసుపైనను పడి విద్యార్థులుకొన్ని ఆఫీసులనుపగులగొట్టినారట-

మదరాసురాష్ట్రములోని కారైకుడిలో ఒక గుంపుపోలీసు లొకరిని అరెస్టుచేసినప్పుడక్కడ రాళ్ళురువ్వుటచే తుపాకులుగుంపుపై ప్రేల్చబడినవి.

లక్నోలో బాంబు

౧౪వఆగస్టువాటి ... లో ఒకచిన్నబాంబు విసరివేయబడెను. దానిఫలితముగా పోలీసువారు కొందరినిపట్టుకొనిరి ఆస్పత్రిలో కొందరు ఒక పోలీసువారికి నష్టముకలిగించిరి

దేశాయిగారి అంత్యక్రియలు

మహాదేవదేశాయిగారి దహనక్రియలు జైలు లోపలనేజరిగెను-మహాత్మాగాంధిగా... సంప్రకారముజరిగెననియు వారు దహనసంస్కారమునకేయుచుప్పుడు అప్పుడుండిరని ప్రభుత్వ వార్త తెలుపుచున్నది

చర్చిల్‌గారు మాస్కో చేరినారు

ఇంగ్లాండుప్రధానమంత్రియగు చర్చిలుగారు మాస్కోనగరముచేరి స్టాలిన్‌గారితోమాట్లాడుచున్నారని ౧౭ఆగస్టువాటివార్తవలన తెలియవచ్చుచున్నది-ఆసమయములో హిందూస్థాన సర్వసేనాయకుడైన వావెల్‌గారున్ను అచ్చటచేరుకొన్నారు- బ్రిటిషునేవానాయకుడు సర్ అలెగ్జాండరుగారున్నూ విదేశాంగకార్యదర్శియొక్క ఉపాధ్యక్షులున్నూ చర్చిల్‌గారివెంటవెళ్లియుండిరి-రష్యాప్రభుత్వపక్షాన విదేశాంగమంత్రియగు మోలటోవ్‌గారున్నూ సేనానాయకుడు మార్షలు వరోషిలోవ్‌గారున్నూ స్టాలినుగారితోసహా ఉండి ఈసంభాషణలలో పాల్గొన్నారు- రూజువెల్టు అమెరికాసభాపతిగారి ప్రతినిధియు ఇందుపాల్గొన్నారు

ఈసంభాషణలో హిట్లరువాళ్ళ దమనమునుగురించియు అతనిపక్షానచేస్తూహము వహించినవారిని నోడించుట గురించియు ఆలోచనలు చేసినారనియు హిట్లరుతుకాన్ని నాశనంచేసేవరకు యుద్ధాన్నిసంపూర్ణశక్తితో సాగించుటకై దృఢప్రతిజ్ఞలను చేసుకొన్నారనియు తెలియుచున్నది-

కడపటివార్త

మేలోట్టిగారి అరెస్టు

హైదరాబాదు ౧౯ఆగస్టు

౧౯ఆగస్టు నాడు హైదరాబాదు నగరములో డాక్టర్ మేలోట్టిగారును, ... చౌధరిగారును రఘునాథస్వామిగారును శ్రీ ... గారును హైదరాబాదురాష్ట్రసంస్థానయవర జలినసువరించి ప్రభుత్వమువారిఆజ్ఞచే అరెస్టు చేయబడినారు-

భారతదేశ మంతటను సంక్షోభ పరిస్థితులు

నాగపూరులో క్షోభ

నాగపూర్, ఆగస్టు ౧౨—

సిటీపోలీస్టాషనుమీద జనము దఱ్ఱిపడెను. పోలీసులు ఆరుపర్యాయములు కాల్చిరి. ఒకరు మరణించిరి. ౧౫ మంది గాయపడిరి. జిల్లా పోలీస్టాషనుమీద దౌర్జన్యము జరిగెను. పోలీసులు లాఠీఛార్జిచేసి కాల్చిరి. సైనికులు రప్పించబడిరి. కర్ఫ్యూ ఉత్తరువు అములు జరిగెను.

జబ్బల్ పూరు

గతరెండురోజులుగా జబ్బల్పూర్ లో, అమరావతిలో గలభాలు జరిగినట్లు, కర్ఫ్యూ ఆజ్ఞలు అమలు పెట్టబడినట్లు తెలియుచున్నది.

ప్రభుత్వ ప్రకటన:— "సెంట్రలు ప్రావిన్సులో విద్యార్థులు, ఇతరులు చాలామంది అల్లరి చేసిరి. జిల్లా ఆఫీసుమీద రాళ్ళు వేసిరి. పోలీసులు లాఠీఛార్జి చేసిరి. దరమిలాను జిల్లా మేజస్ట్రేట్ ఉత్తరువుపై పోలీసులు కాల్చిరి. సిటీ పోలీస్టాషనుమీద జనము పడిరి. ఆరుసార్లు పోలీసులు కాల్చిరి. ఒకరు మరణించిరని తెలియుచున్నది."

నాగపూరులో తుపాకికాల్పులు

నాగపూరు, ఆగస్టు ౧౨—

రాత్రికాంతిప్రకారం గత దినరాత్రి సిటీ ఉదయమునకల నగరంలో గలభాలు జరిగి పోలీసులు కాల్పులు జరిపిరి. నిన్న మధ్యాహ్నము నుండి నగరములో హర్తాళ్ జరుపబడుచున్నది. రైల్వే ఆస్తిని నష్టపరచి టెలిఫోన్, టెలిగ్రాఫ్ తీగలు తెంపినట్లు తెలియుచున్నది. తీగలు ముక్కలుగా చేయబడినవి.

నగరంలో నివసించు సిటీ కొత్వాలు కాల్చబడినది. నిన్న సాయంత్రం దుండగీండ్రు నాగపూరు పట్టణంలోని ఇత్వారా రైల్వే స్టేషను వద్ద ఒక బస్సు, రైల్వేగుమస్తా బద్దలుకొట్టి ధ్వంసము చేసిరి. రైల్వే గూడ్సులు కొన్ని చిన్నా భిన్నమైనవి.

నగరములో అనేకచోట్ల ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది.

ఆగస్టు ౧౦వ తేదిన నాగపూరులో క్షిణించుచున్న పోలీసులు మరియు సైనికులను పోలీసు లోపలివారిని బయటికి గాని బయటివారిని లోపలికి గాని పోనీయుటలేదు. లోపలివారికి ఆహారపదార్థములు కలిగించబడినవి. అన్ని బజారులు మూయబడినవి.

పైని ఆరు రాష్ట్రములలో ఒక గుంపు పైనమూడు రెండుమార్లు కాల్పులు చేయబడినవని, మరియు పోలీసుఠాణాలు ధ్వంసము చేయబడినవని మధ్యరాష్ట్ర ప్రభుత్వమువారు ఆగస్టు ౧౧వ తేదిన ప్రకటించినారు.

మున్సిఫ్ కోర్టుపై దాడి

డక్కాలో ఆగస్టు ౧౧వ తేదిన మున్సిఫ్ కోర్టుపైన గుంపు దాడిచేసి ఫర్నిచరు ధ్వంసము చేసెను. జిల్లా జడ్జిగారు అక్కడికిపోయి రికార్డులను రక్షించ యత్నించగా గుంపులో నివారణ లాఠీలతో ఎదురుకొట్టసాగిరి. అందుపై జడ్జిగారి రక్షకులు గుంపుపైన కాల్చిరి. పిమ్మట పోలీసుదళము వచ్చి బాష్పవాయువు ప్రయోగించి గుంపును చెదరగొట్టిరి. ఈవిధముగ పోలీసులు మాదుపోట్ల బాష్పవాయువు ప్రయోగించవలసివచ్చెను. షేక్ హారిబజారులో పోలీసులు తుపాకులు ప్రయోగించిరి.

రైలుడబ్బాల దహనము

ఢాకాజిల్లాలో బారాముల్ల రైల్వేస్టేషనుపై పెద్ద గుంపు పడి రైల్వే వారి ఆస్తికి చాలా నష్టము కలిగించి నదట. రెండు రైలుడబ్బాలు దహనము చేయబడి నవట.

కొరడాదెబ్బల నిబంధన

కరాచీ, ఆగస్టు ౧౨—

అల్లరి జరిపినా, ఇళ్ళమీద రైలుమీద రాళ్లు పెట్టినా గాయపరిచినా, ఎవరిమ్యూటీకి వారు పనిచేయు టకు వీలులేకుండా అడ్డుపడినా, శిక్షలు హెచ్చు కొట్టుటకు అనుమతించు ఆర్డినెన్సు ప్రకటించ బడినది. పెద్దవారికి కొరడాదెబ్బలు వేసినవారలకు మరణదండన విధించవచ్చునని హెచ్చరించబడినది.

మిల్లు కార్మికుల సమ్మె

నాగపూర్, ఆగస్టు ౧౦

నాగపూర్ లో ఎంప్రెస్ మిల్లు మోడల్ మిల్లుల లోని కార్మికులు ఈ రోజు ఒక గంట పనిచేసిన తరువాత బయటికి వెళ్ళిపోయినారు. ఈ రోజు కొన్ని కర్మాగారాలను మూసివేసిరి. అసలు తెరవలేదు—కొన్ని రెండుగంటల తరువాత మూసివేసినారు.

నాగపూర్ లో కొన్ని ప్రాంతాలలో కాంగ్రెసువాదులు కాంగ్రెసు నినాదాలు గావిస్తూ వీధులలో ఊరేగినారు. వారి వెంట గుంపులు బయలుదేరినాయి.

అల్లరిజేయుటకై యువ్వనందుకు అరెస్టు

అహమ్మదాబాదు ఆగస్టు ౧౨

నేడు నగరములో నిన్న టేకం టె శాంతముగా ఉన్నది. పోలీసువారు నిర్బంధించుటకు ప్రయత్నించగా అట్లు జరగలేదు. అనేక పట్టణములో ఉన్న వారిమీద పోలీసులు అల్లరిచేసిన వారిని గురించి ఏవిధమైన ఆధారములు దొరికిన అక్కడికి వెళ్లి పోలీసులు అరెస్టుచేసిరి. మానక్ చౌక్ పోలీస్ స్టేషను ఎదురుగా చేరిన గుంపును పోలీసులు చెదరగొట్టిరి. అల్లరిచేసిరని చెప్పి, ౨౦ మందిని మళ్ళీ పోలీసులు అరెస్టుచేసిరి.

మొరాదాబాద్ లో పోలీసులకు గాయాలు

ఆగస్టు ౧౧వ తేదిన ప్రారంభమైన హర్తాళ్ అట్లాగే సాగుతున్నది. నిన్న పోలీసు కాల్పుల ఫలితముగా గాయపడ్డవారిలో ఇంతవరకు ౩౦ మంది ఆసుపత్రిలో చేర్చబడిరి. గాయపడ్డవారిలో ఒక పోలీసుభటుడు కూడా ఉన్నాడు. పోలీసుజిల్లాసూపరింటెండెంటు కూడా ఉన్నారు.

అలహాబాదులో తుపాకికాల్పులు

అలహాబాదు, ఆగస్టు ౧౨—

ఒక ఊరేగింపును చెదరగొట్టుటకు పోలీసులు తుపాకులు ప్రయోగించి కాల్పిరి. కాల్పుల ఫలితముగా ఒక విద్యార్థి చనిపోయెను. ౧౨ మంది గాయపడ్డారు. వీరిలో ఇద్దరు బాలికలు. ఒక పోలీసు వ్యాన్ రెండుసార్లు పట్టణములో వీధులలో చేరుచేసి కొట్టి తగులబెట్టబడినట్లు తెలియుచున్నది.

విద్యార్థి సమావేశము

పాట్నా, ఆగస్టు ౧౨—

కాంగ్రెసు నాయకుల అరెస్టుకు అసమ్మతి ప్రకటించడానికి గాను స్థానిక పాఠశాలలన్నిటినుండి విద్యార్థులు నిన్న కాలేజీలు హైస్కూలు సమ్మె చేయాలని కేకలువేస్తూ వీధులలో తిరిగి గాంధీ మైదానము వద్ద బహిరంగసభ జరిగింది

బహిరంగసభ జరుగుటకు ముందుగా అధికారుల అనుమతి పొందలేదన్న నేరం మీద సభముగియగానే అధ్యక్షుని పోలీసులు అరెస్టుచేసి తీసుకువెళ్లుచుండగా వారిని గుంపులు వెంబడించినవి

లక్నో యూనివర్సిటీ విద్యార్థుల నిశ్చయం

లక్నో, ఆగస్టు ౧౧—

లక్నో యూనివర్సిటీ విద్యార్థులు సమ్మెకట్టి నేడు సభజరిపిరి—కాంగ్రెసు నిర్ణయం తెలిసేదాకా సమ్మె కొనసాగించవలసినదని విద్యార్థులు నిశ్చయించిరి. ఇకముందు విద్యార్థులు ఏవిధమైన ఉద్యమము సాగించాలో నిర్ణయించు నిమిత్తము ఒక సంఘాన్ని ఏర్పరచాలని సభవారు నిశ్చయించిరి.

యూనివర్సిటీ ప్రాంతాలలో నేడు పోలీసు, మిలిటరీ బందోబస్తు జరిగినది.

నిన్న వారికి రక్షణగా ఉన్నవారి అంబ్యులెన్సు మోటారు కొన్నిచోట్ల కొంతమంది విద్యార్థులు దానిపై రాళ్ళు విసిరినారు—అందువలన మోటారు ప్రమాదమునకు గురియై దానికి చెందినవారికి గాయము తగిలినది—మోటారు అద్దములు బద్దలైనది.

ప్రజలు రాళ్ళు, ఇటుక బెడ్డలు మొదలైనవాటిని ఇళ్ళలో పోగుచేయకూడదని లక్నో సిటీ మేజస్ట్రేట్ బహిరంగ ప్రకటన పెట్టినారు—ప్రజలలో అలజడి పుట్టించునట్టి వార్తలను వ్యాపించుటగాని వ్రాయుటగాని పనికిరాదని మేజిస్ట్రేటు ఆజ్ఞాపించినారు.

పోలీసుస్టేషనుపై రాళ్లు

అమీనాబాద్ పోలీసుస్టేషనువద్ద గుంపులు రాళ్ళు విసిరినప్పుడు కొందరు పోలీసులు కొంతవరకు దెబ్బలుతిని గాయపడినారు. గుంపులు రాళ్ళు విసరుచుండగా రెండు పోలీసు మోటారు లారీలు చెడిపోయినవి

భారతదేశపరిస్థితి—అమెరికా విదేశాంగ కార్యదర్శి

భారతదేశ పరిస్థితిని గురించి అమెరికా ప్రభుత్వ విదేశాంగ కార్యదర్శియగు కార్డెల్ హల్ గారిని పత్రికా విలేఖరులడిగినారు. ఆగస్టు ౧౦వ తేదిన పత్రికా విలేఖరులకు వారు ఏమియు చెప్పలేదు

లక్నో రైలుస్టేషనులో దోపిడిజరుపుటకు యత్నము

లక్నో, ఆగస్టు ౧౨—

లక్నోలో కాలేజీ, హైస్కూళ్ళలోని విద్యార్థులు సమ్మెకట్టి, పట్టణంలో సిటీ అదయ ములోకొన్నిచోట్ల అల్లరి జరిపినారు. కొందరు విద్యార్థులు చార్ బాగ్ రైల్వే ప్రాంతములో దోపిడి జరుపుటకు యత్నించినారట—కాని, వెంటనే పోలీసులు అక్కడికి వచ్చి గుంపులను నివారించినట్లు తెలిసినది.

చిన్న పిల్లలు గుంపులుగా చేరి వీధులలో నినాదాలు చేసిరి—వారిని దుకాణదారులను మూసివేయవలసినదని దుకాణదారులను ప్రోత్సహించిరి. పట్టణములో కొంతభాగములో హర్తాళము సాగుచున్నది

ముస్తాబాద

కాలమానము

(స్వ-వి) ౫-౧౧-౫౧ ఫ.

ఈ గ్రామము కామారెడ్డిజిల్లాలో చేరినది- సని పరిసరమునపది గ్రామాలనుట్టుకు, మూడు నెల ల నుండి ప్రారంభమైన ఫాటి గాముసుకవరి యున్నది.

పుష్యమిరెండవపాదమునుండి ఎడతెగని ముసురుపడినందున పునాస పైరన్ని కాలుపట్టి ఎరపడినవి- పోకలాపంటపండుటకు లేదు- పెసర చేలన్ని పురుగు కాహుతియైనవి-

ఆశ్రేషకార్తె అంత్యముకావచ్చినది- చెరువుల లోనికి నీరుపగము కూడ రాలేదు- ముందునీరువచ్చు ననుఆశతో రైతులు తమతమ బ్రతుకు తెరవుకొరకు బాలాభూమి సేద్యము చేసినారు-

పశువులకు గాలిరోగము విపరీతముగా ప్రబలియున్నది- ఈ అంటువ్యాధి పరిసర గ్రామములలోగూడ కలదు- ఎద్దులు గాలిరోగము చేపడి లేవలేకున్నాయి పట్టేదార్లు రైతు మజూరులు ఉపయోగము చేగాలిరోగముచే చచ్చిన ఎద్దకళేబరములు లోపొడిచిచంపుచున్నారు- ఎద్దులకు ఏవన్నచున్నారు- ఈ గాలిరోగముచే పెక్కువ పశువులు వద్దిపోయినవి- బతికియున్న పశువులు ఆరు నెలలవరకు కోలుకోకుండా అయినవి-

మాగాణి మదురుపోఅయిన పచ్చపురుగు తెంగిపురుగు, కోమటిపురుగు మొక్కలకు తగిలి పైన్లు చెడిపోవుచున్నవి.

—

కవి అస్తమయము

(ఓ-వి.) లింగపరెంలాగీరు మెహరరా.

శ్రీయుత ధండాబాలంకారెవ్వరరావు పంతులుగారు మాధ్యపేటలో సిద్ధిపల్లెవారు కొంతకాలమునుండి బాధపడుతూ మిషినరీ వైద్యాలయములో ఈనెల ౩౧-వ తేది పరలోకగతులైనారు. శ్రీవారు మంచిభాషాభిమానులు- ఆయుర్వేదముంగా సేవచేయుటయేగాక కవితాగుణపుత్రై పలు రచనలు చేయించినారు- వీరిరచనలతిన ధూర్తులు- అంత్యసమయంలోగూడ మాఘపురాణము నాంధ్రీకరింపతలపూని ఏదు ఆశ్వాసములు తెనిగించిరి- ఆంగ్లభాషా పరిచయముగూడ యుండెను- మాఘపురాణరచన పూర్తిగాకముందే ఆకాలమృత్యువునకాహుతియైనారు- శ్రీవారికుటుంబమునకు సానుభూతి శ్రీవారియాత్మకు శాంతికలుగుటకై సర్వేశ్వరునితో ప్రార్థన,

—

కాలమానము

(ఓ. వి.) పాలేపాడనగర్ ౩ ౧౧-౫౧

కవాడిపల్లితాలూకా షిక్కా-జిల్లా ఆత్రాపుజిల్లాలో చేరినది. ఇక్కడ ౧౦వ తేదినుంచి మదనిక్షత్రమైనా వంవత్సరము పడింది- ఇక్కడి రైతులకు జీవనము చిక్కుట్టు సంతోషించుచుండిరి- కాని అధికవంతుడు మేలుకుర్తిగ్రామములో పెద్దసాయపుత్రే రోగము ప్రబలింపజేసాడు. దానితోరి-౫రోజులలో ౩౦-౩౫ పశువులు మరణించినవి- కటికె రెడ్డి పెంటయ్య ఆకేరైతువిగా చచ్చినవి- అముదపుచేలకుపురుగుతగిలి నష్టమువచ్చినది- పశువులగురించి పశుచికిత్సాలయమునకు రిపోర్టువ్రాయగా డాక్టరుగారు రాలేదని ఏదో మందుకొంపించారు. దానివలనఏమి ఆరోగ్యము కాలేదు- కావున యీ గ్రామంప్రజలు అవస్థపడుచున్నది.

—

నేటి ఇండియా ప్రభుత్వ వైఖరికి కొందరి అసమ్మతి

లాహోరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తియగు సర్ ఆవ్ బిల్సర్ పాటింల్ గారు అగస్టు ౧౨వ తేదిన ఒక ప్రకటనలో గాంధిమహాత్ముని కాంగ్రెసు కార్యవర్గసభ్యులను అరెస్టు చేయుటవల్ల క్షోభములు జరుగునని ప్రభుత్వమువారుగ్రహించలేకపోయిరనినారు- "భారతీయులు ఒక పెద్దలందరును యూరపీయులు భారతీయులు ఏకైక జాతులవారని గ్రహించి, భారతీయులు నీచులుగా పడియున్నారని భావించుచున్నారనుటలో సందేహము లేదు- ఇపుడు అరెస్టులు చేయుటవల్ల రాజకీయపరిస్థితి మాత్రము గాని బాగుపడదు- ప్రభుత్వమువారి చర్యజాతి మతభేదభావముపై కేసికోలేకుండరు.

... ...

అఖిలభారతదేశ శాసనసభయగు అసెంబ్లీలో కొన్ని సభ్యులగు మోహనస్వామి సక్సేనాగారు అగస్టు ౧౨వ తేదినాటి పత్రికలలో ప్రకటనకై యిచ్చిన ఒక వాక్యాలములో తెలిపిన అభిప్రాయము సంక్షేపముగా నిట్లున్నది: "కాంగ్రెసు సంస్థలపైనను, కాంగ్రెసు నాయకులపైనను వేగముగా కట్టిచర్యగైకొనుటవల్ల ప్రభుత్వమువారు బాంబు నుండి ప్రాణాలు విడనీకినవారలైనారని ఆమెరీగారు బ్రాడ్ కాస్టులో తెలిపినారు-

కానిపోయినవారములోజాలలో జరిగిన సంఘటనలు అందుకు విరుద్ధముగా నున్నవి, వాటివల్ల కాంగ్రెసు ఎంత నిగ్రహమును చేసచుండినదియు బుజువైనది-

"దేశమంతటను కాంగ్రెసు నాయకులను, సేవకులను అందరిని అరెస్టు చేయుచుండుటవల్లను, కాంగ్రెసు సంస్థలను నిషేధించినందువల్లను ప్రభుత్వమువారు కాంగ్రెసువారలు వేగముగాను ప్రయోజనముగాను పనిచేయుటాలు నుంచి చేసినారు- అందువల్ల రక్తపాతమును, ఇతరముతైన విక్రమసంఘటనలను తొలగించ అనిన భారము సంపూర్ణముగ ప్రభుత్వముమీదను, మరియు విశేషించి ఇయ్యనున్నవారైన ప్రభుత్వసభ్యులమీదను ఉండును- అయినప్రజలు గాంధిమహాత్ముని కదపటిశుసవాసనయొక్క అర్థమును జప్తిలోనుంచుకొనవలెనని, యీ ప్రభుత్వము పట్టుదలతో నిగ్రహమును వెల్లడించినను, అహింసతో నుండగలరనియు కేసిప్పటికిని ఆశతో అధించుచున్నాను-

అరెస్టు చేయబడినవారలతో వారిబంధువులకుకూడ ఎట్టిసంబంధము గాని ఉండరాకనియు, కాంగ్రెసు అధ్యక్షులును ఇతరులైన కాంగ్రెసు కార్యసమితి సభ్యులును ఉంచబడిన చోటులను ఎవరికిని తెలియనీయరాదనియు ప్రభుత్వము చేసిన నిర్ణయమును గురించి చెప్పుట ఆసందర్భముకాదు- ఈపంగతులు ప్రజలమనస్సులకు చాల అందోళన కలిగించినవి- ఈ నిర్బంధనలను ఎంతత్వరగా తొలగించిన అందరికిని అంతమేలు."

... ...

శ్రీ మాన్ సి. రాజగోపాలాచారిగారు, అగస్టు ౧౧వ తేదిన "యునైటెడ్ ప్రెస్"వారికిచ్చిన ఒక సందేశములో ఈక్రిందిఅభిప్రాయము తెలిపినారు;

"అఖిలభారత కాంగ్రెసు పరిషత్తు పనులు కాబోవుచున్నను నేను బ్రిటిషుపత్రికలలో వచ్చిన ఒక సందేశమును సంపాదకీయ వ్యాసమందు ఆమోదించుచు "న్యూస్ క్రానికల్" పత్రిక చేసిన ఇప్పుడు ఏర్పాటుచేయదగిన ప్రభుత్వమునిషయమై

సమస్యలకు నే ఒప్పుకొంటిని లోలో దేశరక్షణలోను విదేశాంగవిషయములలోను బ్రిటిషు వారికి ఆయుధ్ధముజరుగుచుండగ కాలము వరకు చేయు బడుటయును ఒక ప్రశ్న యుండెను- కాంగ్రెసు కోరిక అఖిలభారతకాంగ్రెసు పరిషత్తుగా నిర్ణయమున్నది- అతిశీఘ్రముగా విధించినట్లైనది- ఈవిషయములో బ్రిటిషువారి వాంఛ ఏమిటి? యుద్ధకాలములో కొద్దికాలమువరకు భారతప్రభుత్వము యుద్ధమును సాగించుటలో బ్రిటిషువారితో సహకారము చేయుటకు తనయుక్తమని కాంగ్రెసు సంయుక్తరాష్ట్రముల ప్రభుత్వములను విచారింప వలసిన యుండెను- ఇదివిస్మరించరాదని కాంగ్రెసు కోరినదానిలో స్పష్టముగా చెప్పబడియున్నది- ఇంతేకాక బ్రిటిషువారేమికోరినను కాంగ్రెసుయొక్క ప్రధాన దుమునకు విరుద్ధముగాను- అదిఏమిటనగా, భారతదేశపు యుద్ధప్రయత్నములను నమ్మకముగా స్వాతంత్ర్యముకొరకునను ఆధారమైన దేశభక్తిపూర్ణమైన జాతీయప్రయత్నముగా మార్చుటయే- భారతదేశమును అస్వతంత్రదేశముగా నుంచుటకును, భారతదేశపు యుద్ధప్రయత్నమును విదేశీయముగాను బలాత్కారముచే చేయించుటకును దానినికనుకూలించుటకును ఉద్దిష్టమైన ఎట్టి ఏర్పాటునుగాని నిష్ప్రయోజనమగును-

"ఇంతకంటె ఎక్కువగ వార్తాపత్రికలలో విపరీతించలేను 'న్యూస్ క్రానికల్' పత్రిక వారు కోరినప్రశ్నకు నేనిచ్చిన సమాధానము, గాంధిమహాత్ముని కోరిన ఒప్పందము విషయమై వ్యక్తీకరణకై సమృద్ధిగా అవకాశము కల్పించునని ఎంతో ఆశతో నుండిరని తెలియును- ఇప్పుడైనను ఓడ ప్రభుత్వమున్న, వైస్రాయిగారును తమకు తగినంత అవకాశమిచ్చినచో తప్పక అంగీకరించవచ్చును,

"ఇప్పటిపరిస్థితి ఏర్పడుటకు కారకులు కాంగ్రెసువారే కాని ప్రభుత్వమని గాని చెప్పుటకు ఇప్పుడు ప్రయోజనము. అందువల్ల ఏమి లాభము లేదు- కాని విషయము అనుకున్న వాటిని అన్నింటిని, ఆదినముననే సాధకులిద్దరు గ్రహించి పరిశీలించినచో, బ్రిటిషు ప్రభుత్వము వారిచెంతనున్న నీటిని ఎక్కువ రక్తము చేయగలిగి ప్రయత్నము చేయబడినది- కాంగ్రెసు అంతయు ఇప్పుడు కారాగారములో నున్నది- ప్రభుత్వమువారి శాసనవిధానము, సంపూర్ణ దేశము ఒకటి అప్పజెప్పి మరొకటి బాధించుచున్నది- గాంధిమహాత్ముని ఈ రెండును ఇష్టము కానివి- ఇప్పుడు ద్వేషము చాలవేగముగ వృద్ధియగుచున్నది- భారతదేశములో అహింసపక్షమువారలు కేవలము వదలి కోరికగలవారలు ఇప్పటిస్థితినిచూచి సంతోషించరాదు. ఈపరిస్థితి గడియగడియకు చెడిపోవుచున్నది."

... ...

డా. గాలిరాష్ట్రి ప్రభుత్వమందలి మంత్రియగు డాక్టర్, శ్యామప్రసాద్ ముఖర్జీగారు ఇప్పటి రాజకీయపరిస్థితి యొక అవలంబించబడుచున్న విధానముపట్ల తనకసమ్మతిని తెలిపి ఈవిధానము మారదలనిచో తాను అధికారములో నుండలేనని తెలిపినారు,

... ...

అహమ్మదాబాదులో నేషనల్ వార్తాపత్రికయొక్క నాయకుడైన శేట్ కాంతిలాల్ మంగల్ దాస్ గారు రాజీనామానిచ్చిరి.

... ...

భారతదేశపు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శియగు జోషిగారు బ్రిటనులో కమ్యూనిస్టుపార్టీ కిచేసినట్లు ఉద్దేశించిన ఒక లేఖను హారీపొలిట్ గారికిపంపినారు. అదిపొలిట్ గారికి అగస్టు ౧౨వ తేదిన చేరినది. అందులో ఈ క్రిందివిధముగ నున్నది:-

"క్రొత్తగా శాసనసమ్మతమని చెప్పబడినట్టి భారతదేశపు కమ్యూనిస్టుపక్షము తన బ్రిటను మిత్రులను అభినందించుచున్నది- స్వాతంత్ర్యకాముకులైనమానవుల జీవితములో ఇప్పుడేర్పడియున్న విషమసమయములో మావిధానము భారతజాతియైక్యతను సాధించుటకును జాతీయ ప్రభుత్వమును ప్రతిష్ఠించునట్లు చేయుటకును, భారతదేశములో జాతీయప్రభుత్వము నేర్పాటునకు యత్నము చేయుటకు బద్ధమైయున్నది,

"మాతోడిదేశభక్తులు సామ్రాజ్య తత్వము గలవారలుచే ఇప్పటి ఆత్మవినాశకరమైన పద్ధతినవలంబించుచున్నట్లు స్పష్టమైనది- అప్పుడు బ్రిటిషుప్రజలను భారతదేశ స్వాతంత్ర్యమును ఒప్పుకొనుటకును, ఇప్పుడు జాతీయప్రభుత్వము నేర్పాటుచేయుటకును సిద్ధపడి కాంగ్రెసుతో రాయబారములు జరుపవలెనని బ్రిటిషుప్రభుత్వమును కోరవలెను.

"రాయబారములను మరల ప్రారంభించుటకు ..." [illegible] "... స్వాతంత్ర్య ప్రభుత్వము ... తీర్పరచవలెను."

—

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1946 సంవత్సరపు 3 o/o డిబెన్చరు బాండ్లు కొనువారికి సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేక స్కీం.

(1) సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1946 సంవత్సరపు 3o/o డిఫెన్సు బాండ్లు ప్రకటించబడిన రేటుప్రకారము యిచ్చెదరు

(2) బాండ్లకొరకు దరఖాస్తుచేయువారు తాముకొనదల్చుకొనిన మొత్తములో ప్రతిశతి 5 వంతు ముందుగా చెల్లింపవలయును. రు|| 100 అను అంకెకు పైనగాని దరఖాస్తులు తీసికొనబడును.

(3) తరువాతి బాండ్ల మొత్తము యీక్రిందివిధముగా చెల్లింపవలయును. మొదటి మూడు నెలలవరకు ప్రతినెల 5 గాని అంతకెక్కువగాని చెల్లింపవలయును, మిగతిమొత్తము దరఖాస్తుచేసిన తేదినుండి రెండుసంవత్సరములలోగా కొన్న వాయిదాలగా చెల్లింపవలయును.

(4) బాండు విలువపూర్తి చేయుటకై చెల్లింపబడిన కిస్తు మొత్తములపై బ్యాంకువారు నూటికి 2 1/2 వంతున వడ్డియిచ్చెదరు.

(5) పూర్తి మొత్తము చెల్లించిన తరువాత బాండ్లు యివ్వబడును

(6) బాండు మొత్తముపూర్తిగా చెల్లించనిచో (వడ్డీ 2 1/2 వడ్డిలేకపోయిన, బాకీ నియమింపబడిన తేదినుండి సరియైనవడ్డీ చెల్లించబడును

(7) బాండుయొక్క పూర్తి మొత్తమును చెల్లించకముందే అత్యవసరమైనచో బ్యాంకువారు దానిని మార్కెటు రేటుప్రకారము విమియోగించి ... చెల్లించవలసినదైనను పట్టుకొని మిగత పైకమునిచ్చెదరు.

హైదరాబాదు-దక్కన్ | మేనేజరు.

౧౯-౮-౪౨ | [illegible]

గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర శ్రావణ శు॥ ౯ గురువారము

మహాదేవ దేశాయిగారు

మహాత్మాగారి కార్యదర్శి గారగు మహాదేవదేశాయిగారు చనిపోయిరి. వారు తమగురువులతోపాటు పట్టుపడి జెయిలులో నిర్బంధింపబడిరి. వారము దినాలు సరిగా ముగియలేదు. అంతలోనే యింతటి పిడుగువంటివార్త వినవలసివచ్చెను.

ప్రభుత్వకార్యదర్శులకు నెలకు వేలకొలది రూపాయిల జీతాలిత్తురు. వారు విశేషముగా సంతకాలుచేయుటలో ప్రవీణులు. గాంధీగారి యీకార్యదర్శి జీతములేనిబంటు. నిరంతరమున్నూ వ్రాస్తూయుండేవారు. ఇది సామాన్యమగు త్యాగముకాదు. అతడు ప్రయత్నించియుంటే గొప్పమంత్రిఅయ్యేవాడు. కాంగ్రెస్సుప్రభుత్వం ఏర్పడిననాడు ఆపదవి వీరికి సులభంగా దొరికియుండెడిది. ఇచ్చేవారు ఇచ్చినా వీరు ఒప్పుకొనేవారుకారు. వీరికి గాంధీగారి సేవఅంటే ఒక వైస్రాయిపదవి దొరికినట్లు భావించేవారు.

భారతదేశములో చాలాపత్రికలున్నవి. సంపాదకులకు వేలకొలదిగా నెలజీతాలిత్తురు. పత్రికలన్నియు ప్రకటనలపైన బ్రతికేవి. చందాదారులిచ్చే అల్పధనంతో ఏపత్రికయున్ను బ్రతుకలేదు. పత్రికను ప్రోత్సహించేవి ప్రకటనలే. కాని చందాదారులు తామేమో మహాదానాలుచేసేవారివలె పత్రికలను తిట్టిపోయుచుందురు. మహాదేవదేశాయిగారుకూడా యంగ్ఇండియా, హరిజన్ అను రెండుపత్రికలను అనేక సంవత్సరాలు నడిపినారు. మొత్తముప్రపంచములో ప్రకటనలులేకుండానడచిన పత్రికలీరెండే. అట్లుండినను ఏటేటయంగ్ యిండియా పత్రికనుండి ౫౦ వేలవరకు లాభంవస్తుండెను. ఆలాభం దేశాయిగారు అనుభవింపలేదు. అది దేశానికే వినియోగమైంది. అట్లైతే ఇతరపత్రికలున్నూ ప్రకటనలులేకుండా ఇట్టిలాభం ఎందుకుపొందగూడదంటారేమో! ఇతరపత్రికలకు గాంధీగారు వ్రాయలేదు. అదే యిందలిరహస్యము. అందరున్నూ గాంధీలుకారు.

దేశాయిగారు అసాధారణవ్యక్తులు. మనలో శాస్త్ర వ్రాయనేర్చేవరకు గ్రంథాలు తెగవ్రాసి అచ్చుకొట్టి ప్రచారం చేసుకొనేవారు చాలామందికలరు. వారికి దేశాయిగారి విజ్ఞానంలో సహస్రభాగంకూడాలేదు. భారతీయనాయకులలో ఇంత చదివినవారు అరుదు. బహుగ్రంథాలను ఓపికతో చదివేవారు. వారి వ్యాసాలు అచ్చముగా గాంధీగారి వ్రాతలవలెనేఉండేవి. భ్రమరకీట న్యాయమంటే ఇదే అనవలెను. గురువుగారితో శిష్యుడుసంపూర్ణముగా ఐక్యతపొందినాడు. శైలి భాష,భావములు, అన్నియు గురువుగారివంటివే.

గాంధీగారికి సన్నిహితబంట్లలో ఇతడు అత్యంత సన్నిహితుడు. గాంధీగారిని తృప్తిపరిచేవారు చాలాఅరుదు. అతన్ని సంపూర్ణంగా తృప్తిపరచినాడంటే ఇతని ఘనత యెంతటిదో వ్యక్తమగుచున్నది. రాత్రింబవళ్లు గడియారమువలె పనిచేసేవారని ప్రతీతి. పరిశుద్ధాంతఃకరణము కలవారు. పరమప్రీతి పాత్రుడు. గాంధీగారి ముఖ్యభాష్యకారుడు. దేశసేవచేసినవారిలో అగ్రస్థానమలంకరించినవారిలో నితడొకడు. దిట్టమైన విమర్శకుడు. నిర్భయముగా భావప్రకటనచేయువాడు.

ఉత్తమ మరణముపొందినాడు. దేశసేవలో, జెయిలులో, నిష్కామకర్మచేయుచూ తనవిధిని నెరవేర్చి ఏదీర్ఘరోగమున్నూ జబ్బున్నూలేకుండా సుఖముగా ఆకస్మికముగా కనులుమూసుకున్నాడు. మహాధన్యుడు. అద్వైతుల విశ్వాసప్రకారము పునర్జన్మరాహిత్యమునుపొంది పరమేశ్వరునిలో ఐక్యమైనాడు. అతని స్మరణ, అనుకరణము,మనకు మిగిలియున్నవి. మనము వారిత్యాగానికి- వారు చేసిపోయిన సేవకు, వారి దేశభక్తికి, అర్హులమగునట్లుగా ఆచరించుకొనదగినవారము. మహాదేవదేశాయిగారికుటుంబానికి పరమాత్మ శాంతిని సహనమును ప్రసాదించుగాక. అట్టివారిని బహుళముగా ఈ దౌర్భాగ్య దేశమునకు ప్రసాదించుగాక.

బావుల క్రింది భూమిపన్ను

మాఫీవివరణ

హైదరాబాదు ప్రభుత్వ భూమ్యాదాయశాఖవారు గస్తీ౧౬లేక ఫసలీ ౧౩౫౧ద్వారా యీవిధముగా శాసించియున్నారు-

౧౩౫౦ఫ॥ మాఫీసందర్భములో ౧౬-బహిశ్ ౧౩౫౦నాటి ఆజ్ఞానుసారము బావులక్రింది భూములవిషయములో గతసంవత్సరంవలె ఖాల్సాలో రూపాయిలో ౧౦అణాల రాస్తైలున్నూ జాగీర్లలో రూపాయిలో ౩ అణాలున్నూ పన్ను మాఫీచేయబడుచున్నది. ఈసందర్భములో సెరకు మామూలీ జాగీరున్నూ ఖాల్సాయున్నూ కలిసియుండు గ్రామాలలో ఎట్లు ఆచరించుకొనవలెనో తెలుపవలెనని విచారించబడెను. అందుపై మజ్లిసు దారుల సభలో ఈ సమస్య ప్రవేశపెట్టబడెను. అందిట్లునిర్ణయించిరి- ఏజాగీరు గ్రామంలో ఖాల్సాభాగం రాబడి యెక్కువగాయుండునో అచ్చట ౧౦-౨ మాఫీయియ్యబడును. అంతకంటె తక్కువగా నుండుచోట ౩అణాలు మాఫీయియ్యబడును. ఈనిర్ణయం కౌన్సిల్ ద్వారాను హుజూర్ నిజాంగారికి పంపుకొనబడెను. వారుగౌరవనీయమైన ౧౩౫౧ నాటి ఆజ్ఞ ద్వారా యీవిధంగా శాసించిరి- "ఏజాగీరు గ్రామాలలో సర్కారువారి భాగం ఎనిమిదణాలుండునో అచ్చట రూపాయికి ౩అణాల మాఫీయియ్యబడును, ఎక్కువైతే ఎనిమిదణాలుకంటె ఎక్కువభాగం సర్కారువారిదుండునో అచ్చట రూపాయికి ౧౦-౨ ప్రకారము మాఫీయియ్యబడును."

జిల్లాలలో సత్యాగ్రహసందర్భములో కొందరిని పోలీసువారు అరెస్టుచేసినట్లు తెలియవచ్చుచున్నది- మెటుపల్లి జాగీరులో శ్రీ [illegible] పురుషోత్తములు అను [illegible] పట్టుకొన్నారు- వారిని సెంట్రల్ జెయిలులో నుంచినారు- మహబూబాబాదులో నలుగురిని అరెస్టుచేసినారు- అందు బాలాసాహెబ్ [illegible] గారున్ను ఆర్-డి-దేశ్‌పాండేగారున్ను చేరియున్నారు- ఔరంగాబాదు జిల్లాలోని పటణ్ లో [illegible] అరెస్టుచేసినారు-

…   …

హైదరాబాదు రాష్ట్రములో కొనిపాటి [illegible] ప్రతులను ఏర్పాటుచేసి ప్రభుత్వమువారు పత్రికలకు [illegible] మాత్రమే [illegible] [illegible] ఏర్పాటు చేయుచున్నారని తెలియవచ్చుచున్నది-

…   …

హైదరాబాదుప్రభుత్వమువారు మరికొందరిని నవాబు అక్బర్ యార్జంగు గారిని రాజా పన్నాలాలు గారిని శాసనసభా సభ్యులనుగా నామకరణం చేసినారు-

…   …

హైదరాబాదునగరంలో గ్రాసీరుకంను గా [illegible] ఆశించినారు- కాని ప్రభుత్వము వారిట్లు తెలుపుచున్నారు- ఈ సారి [illegible] [illegible] కొత్త నీరుకటాలు వచ్చినందున- ఈకాలములో పటిక దొరుకుట కష్టము- దండుకుపోగొట్టుటకు పటిక కొద్దిగా వాడుచున్నారు- కాని క్రిములు చచ్చుటకు క్లోరైన్ వాడుచున్నారు- అయితే జనులు తాము త్రాగునీటిని కుండలలోపట్టుకొని కుండనుండి దుమ్ముధూళి పటిక ప్రకారం కలిపితే సరిపోతుంది.

…   …

యుద్ధసైనికులు క్రిస్మస్ పండుగలు పండుగగాను హైదరాబాదులో ఉత్సవము జరిపినారు-

డా-బహాదుర్ ఇం॥యా, న-మిర్జాయార్జంగు న-హైదర్ జంగు-అర జ-అహ్మదుగంజశర్మలు కార్యవరకు మెంబర్లుగా ఉన్నారు-

గోధుమల విక్రయవ్యాపారంవిషయమై హైదరాబాదుప్రభుత్వంవారిట్లు తెలుపుచున్నారు- ఇకముందు ఎవరున్నూ ప్రధానమంత్రిగారి యాజ్ఞపొందిన అధికారియొక్క సెలవులేనిది పైధాన్యాలవ్యాపారం ఒప్పందములు చేయగూడదు- ఇంతకుముందే జరిగిన ఒప్పందములు సర్కారువారి [illegible] [illegible] పడియుండెను-

…   …

కనిష్ఠవర్గాలలోనుండే సర్కారీ ఉద్యోగులంతా [illegible] మించినవారుకాగా కి ఫ్యామిలీ పెన్షన్ ఫండులో చేరవలెనని ఆజ్ఞ అయినది-

…   …

హైదరాబాదుపౌరకృషిశాఖవారు ఆలంకాలోని గౌశలగృహాలలోఉండే వాకొంటకు సంస్కృత శాసనము ప్రకటించినారు- దానినిమీరాలీ ప్రొఫెసరు గారు చదివి వ్యాఖ్యానించినారు-అది క్రీ-శ-౧౫౦౦నాటిశాసనము-వాకొంటక రాజచరిత్రకు చాలాపనికివచ్చునట్టిది-౧౫౦పంక్తులు గ్రంథము [illegible] మాత్రమే [illegible] [illegible] ఇదిచాలాముఖ్యమైనది- ప్రచురణముఅను పత్రిక లకుకూడా ఇచ్చుటలేదు-

హైదరాబాదు పత్రికాసంఘమునకు నవాబు సర్ అమీన్ జంగు బహదూరు గారు ౫౦౦రూ- దానం చేసినారు-

…   …

సైనాన్సుమంత్రిగారగు గోకులాంబహాద్దురుగారు అధికారులనుఅనధికారులను కొందరిని పిలిచి రాష్ట్రమందు మితవ్యయమును గురించి ఆలోచించిరి. వెళ్ళినవారిలో పింగళి వెంకటరామరెడ్డిగారు ముఖ్యముగా బేగం జైన్ యార్జంగుగారు మిస్ పద్మజా గారు రాజా పన్నాలాలు గారు మున్నగువారుండిరి- ధనాభివృద్ధిచేయుట లోకకల్యాణమునకై అనాథలను పోషించువారికిచ్చే మితవ్యయనిధి ఏర్పాటుచేయుట స్టోరులను స్థాపించుట,ఆరోగ్యము పెంచుట మద్యపానని షేధము పన్నులు సాధారణముగా వీటిపైన చర్చించబడెను.

గో-సైనాన్సుమంత్రిగారు గ్రామాభివృద్ధికై ప్రభుత్వమువారు ముఖ్యముగా ప్రయత్నముచేయుచున్నారనియు జనులలో ఆర్థికస్థితి వృద్ధిపరచుటకు పెక్కుపనులుచేయవలసియున్నదని వీటిని స్థాపింపబడునని హైదరాబాదులో సిద్ధముచేయబడును హైదరాబాదురాష్ట్రమంతటను వ్యాపించగలవని తెలిపిరి-

…

సికింద్రాబాదు స్థితి

గతమంగళవారం నాడు ఇచ్చట చాలాతీవ్రముగా అల్లరులు జరిగెను- అనాడు మధ్యాహ్నం గడియార స్తంభం ప్రవేశపెట్టబడెను- గాంధీ వాదులు అల్లరులు చేసిరి- రాళ్లు రువ్వుట మొదలయ్యెను- పోలీసువారు వచ్చి లాఠీచార్జీ చేసిరి- హైదరాబాదునుండి పోలీసు సిబ్బంది సహాయార్థంవచ్చెను- సాయంత్రము రాళ్లు రువ్వుట మరీ ఎక్కువయ్యెను-టియర్ గ్యాసు పోలీసులు ఉపయోగించిరి- కాల్పులు జరిపిరి-అందుకొందరికి గాయాలాయెను- పోలీసువారిని తరుమకొట్టిరి-రాష్ట్రంలోని బ్రిటిషు పోలీసులు [illegible] సహాయం ప్రకటింపబడెను-పరిస్థితి అల్లరి [illegible] ఎక్కువయ్యెను-మహబూబు కాలేజీవద్దను రైలు [illegible] అల్లరులు జరిగెను-కాని పోలీసువారు [illegible] చేసిరి- రాత్రికాలములో అల్లరిమూకలు కర్ఫ్యూ-హుకుము పెట్టిరి- పోలీసువారికి సహాయముగా మిలిటరీ సిబ్బంది వచ్చెను- సికింద్రాబాదు అధికారులు ప్రకటనలు చేయుచున్నది-

హైదరాబాదుస్థితి

హైదరాబాదు సరిహద్దులలో రాష్ట్రమంతటను కాంగ్రెసువారు అరెస్టు సంబంధం [illegible] జరిగెను- పోలీసు ఏర్పాట్లు చాలాఘనంగా ఉండెను- హైదరాబాదు నగరములో అల్లరులు జరుగకుండా పోలీసుసిబ్బంది

…   …

ఎక్కువచేయబడినది-శనివారం ౧౫ఆగస్టువాడు సికింద్రాబాదులో శాంతంగాఉండెను-దుకాణాలు అన్నీ పనిచేసెను-కాని మున్సిపాలిటీ మిల్లులోఇంకా పూర్తిగా పనులు జరుగుటలేదు-౧౫వరకు సికింద్రాబాదులో గడియారస్తంభం అమలులోనుండునట్లు శాసించినారు-

౧౫ఆగస్టు శనివారంసాయంకాలము ౬. ౫౦ గంటలకు హైదరాబాదు సుల్తానుబజారు క్లాక్‌టవర్ వద్ద శ్రీ [illegible] గారు మరికొందరు సత్యాగ్రహంచేసిరి పోలీసువారు అతన్ని వెంటనే అరెస్టు చేసిరి-కాంగ్రెసు కేకలు వేసినవారిలో ఇద్దరి విద్యార్థులనుకూడా పట్టుకొనిరి- పోలీసువారు [illegible] [illegible] [illegible] సత్యాగ్రహి అరెస్టు తర్వాత జనులు గుంపులుగా చెదరిపోయిరి-

…   …

"మాకుదిక్కు లేదు"

మహామాత్యుల ప్రసంగము

శుక్రవారంనాడు జాగీర్దారుల పక్షమున రాజా ధరంకరంగారును-ఖా-గ-నిజాంగారి జన్మదినోత్సవంచేయుచు ఒకవిందుచేసిరి- అందునవాబు ఛత్తారీమహామాత్యులు గారు విందు అనంతరము ఉపన్యాసమిచ్చుచూ ఇట్లు సెలవిచ్చిరి—"ఇప్పటికాలమే [illegible] [illegible] బ్రిటిష్‌ఇండియాలో స్థితిగతులు [illegible] [illegible] కాని దేవుడు మీరాష్ట్రమును మీ ప్రభువు రక్షించుగాక! మీరు సహాయపడి యున్నారు-మాకెవ్వరున్నూ లేరు- మీరు మీ సేవకులను [illegible] మీరాజభక్తిపరులు మీ ప్రభుసేవను బాగాచేయవలెను-

---

స్వామిరామానంద అరెస్టు

స్వామిరామానందతీర్థగారు తెలంగాణ [illegible] [illegible] [illegible] బొంబాయి ఢిల్లీయందిరి-వారుగత శనివారంనాడు హైదరాబాదునకువచ్చిరి- వారిని స్టేషనులోనే గాక వారిని పోలీసువారుఅరెస్టుచేసిరి-

…   …

మహాదేవదేశాయిగారి మరణమునకు శోకసంతాపమును తెలుపుటకు హైదరాబాదులో కొన్ని స్థలాలలోదుకాణాలు మూసివేయబడెను-

…   …

౧౫ సోమవారంనాడు సాయంకాలము హైదరాబాదుసుల్తాన్‌బజారుమోటవర్ క్లాకువద్ద సత్యాగ్రహము జరిగెను- నలుగురిని అరెస్టుచేసిరి- ౨౦౦౦మందిఅచ్చట గుంపుగూడిగలిబిలీచేసిరి- పోలీసువారు లాఠీచార్జిచేసిరి- జనులచుండి రాళ్ళు రువ్వబడెను-లాఠీచార్జిలో సుమారు ౬ మందికి గాయములు తగిలెను-

…   …

హైదరాబాదురాష్ట్రంలోని కాంగ్రెసువంటి యూనియన్ మొత్తమనుకొనిన ప్రభుత్వము వారిశాసనముపై శ్రీ రమచంద్రరావుఅరుదు గారుఅయుదోడ్డనుండి ఈరాష్ట్రములో కాంగ్రెసు అరద్దయియున్నది-దాన్ని ఉద్ధరించే ప్రయత్నం కూడా ఎవరున్నూ చేయరాదేమని అభిప్రాయమిచ్చినారు-

…   …

౯ సోమవారంనాడు వాదుగా వారిపై [illegible] సాంకేతిక స్మారకోత్సవము కొనసాగించుటకై [illegible] పరిస్థితులబట్టి అది ఆపివేయబడెను-

శుభంబూయాత్

మ. ఘ. వ. నిజాంగారి ప్రవచనము

ఒకస్థానిక [illegible] [illegible] మొహబత్ వారు శ్రీ ఘ ఘ వ. నిజాంగారు [illegible] దినం వ్రాసినారు- "మహారాజా (కిషన్ ప్రసాదు) బహద్దురుయొక్క పెద్ద మనుమరాలు (మహి ల్యానుసేకర్) గోపాల్‌నాథ్ వారి మనుమడు నిజాముద్దీన్ ఖాన్ మరియు మహారాజా బహద్దురుయొక్క పెద్దకుమారుడు మహాలక్ష్మీ [illegible] వీరి వద్దలావణ్యను ఆశీర్వదించి దేవుడు వివాహముచేయుచున్నారు. మరిమేము ముందు వివాహం సబ్బయు."

హైదరాబాదు సత్యాగ్రహం

౧౨ సోమవారంనాడు సాయంత్రం హైదరాబాదు నగరంలో నలుగురు సత్యాగ్రహం చేసిరి-వారిని పోలీసువారు పట్టుకొనిరి-

సికింద్రాబాదులో కాంగ్రెసువారిరైన తనమోటరుకారుగారు ఇట్లు పత్రికాప్రకటనం చేసినారు- జనులు శాంతియుతులై యుండవలెను- పోలీసువారు నవాబుగారివారిపై కార్యకర్తలపై కూడా-దీనికి ప్రతిఘటన పరసౌధములు యేర్పడును-

…   …

సికింద్రాబాదులో రామయ్యఅను వ్యాపారి సత్యాగ్రహమువారు నిర్ణయించినవానికన్న ఎక్కువ ధరకు గోధుమలు అమ్మినందుకు ౩౫రూ- జుర్మానా చెల్లించునట్లు శిక్షించినారు-

…   …

౧౨ఆగస్టునాడు సుల్తానుబజారులో పోలీసువారిపై రాళ్లురువ్వినవారిలో కొంతవరకు నిమ్మగా అందరిని పోలీసువారు నిర్బంధించిరి- చాలామందిని విచారించిరి- కొందరిని పట్టుకొనివిచారించి వదలిపెట్టిరి,

…   …

హైదరాబాదులో సుల్తానుబజారులోఉండే ఖాదీభండారము ప్రస్తుతపరిస్థితులనుబట్టి ప్రతిసంవత్సరము మూసియుంచుటకై అఖిలభారత చరఖాసంఘమువారు నిర్ణయించినారు-

…   …

హైదరాబాదులోని సత్యాగ్రహము

౧౨ సోమవారంనాడు హైదరాబాదునగరంలో పోలీసువారిపై రాళ్ళురువ్విన నేరములో ౧౨ సోమవారంనాడు న్యాయస్థానములో కొందరు సత్యాగ్రహులకు శిక్షలువిధించినారు- జెయిలుశిక్షయున్నూ ౫౦రూ- జుర్మానాయున్నూ విధించినారు-

సికింద్రాబాదులో మంగళవారమునాటి వార్తప్రకారము ౫౦కయ్యకొంతమందిని-దుకాణాలు తెరిచినారు బర్మ్యకమిద్యార్థులు సరిగాపోవుచున్నారు పోలీసులు పట్టుకొన్నవారిని వదలినారు

…   …

ఉస్మానియావిద్యాపీఠకళాశాలలో హైదరాబాదు స్వాతంత్ర్యదినమును హిందూముస్లిందివ్యార్థులుచాలావిజయవంతముగాచేసిరి-విద్యార్థులును ప్రొఫెసర్లును ఉపన్యాసాలిచ్చిరి- మ-ఘ-వ-నిజాంప్రభువుగారియెడ తమరాజభక్తిని ప్రకటించుచు తీర్మానముకావించిరి-డా-యూసఫ్ హుసేనుఖానుగారు హైదరాబాదు పూర్వచరిత్రనుపూర్వనవాబులఘనతను సంక్షేపముగా తెలిపిరి-

తర్వాత విద్యామంత్రిగారగు నవాబుమెహదీయార్ జంగుబహద్దురుగారిట్లు మాట్లాడిరి- ఈ సంస్థవిద్యార్థులు నాపద్దకువచ్చినన్ను అధ్యక్షత వహింపుమనికోరగా సంతోషముతో ఒప్పుకొంటిని-ఈదినముచాలాసుదినము మ-ఘ-వ-నిజాంప్రభువుగారియందేకమను మీకునుప్పింపు గౌరవము నాకులభించినది-ఈపర్వములో ప్రతిఅక్షరం దంచిలునట్లైనది- ఈపురాతన రాజ్యముయొక్క ప్రజలముమనము-దీనిశాశ్వతంగానిలువ ఆలోచనలుచేయుటమునవిధి-రాజ్యస్థాపకుడగు అసఫ్ జాహిగారుదీనిని న్యాయముపై ఆధారపడినదానిని స్థాపించినారు-తం ర్వతప్రభువులు దీనినే ఆధారముగాచేసికొని పాలించినారు- ఈరాష్ట్రమును శాంతముగా ఉత్తముగాదేవుడు రక్షించవలెననికోరుచున్నాము-

ఆటుతర్వాత ప్రధానమాత్యులగు నవాబు ఛత్తారీగారిట్లు సెలవిచ్చిరి-అసఫ్‌జాహీ ఢిల్లీసామ్రాజ్యమునకు నష్టం లిరిగించలేదు ఎన్నడున్నూ చేయలేదు- తర్వాతవారు ఢిల్లీరాజ్యమునకు అభిమానముంచియుండిరి- ఇప్పటి అభివృద్ధి మనపూర్వులు మనకిచ్చిపోయినట్టిది- దానినిరక్షించుట మనవిధియైయున్నది- ముందుకాలములోనిపని యీకాలమైయున్నది- నవాబుగారు విద్యార్థులకు మరికొన్ని ఉపదేశాలిచ్చి ఒకర్వాత సభముగిసెను-

జిల్లాలోని పలుతావులలో హైదరాబాదు స్వాతంత్ర్యదినోత్సవము జరిగెను-

---

సికింద్రాబాదు కంటికొండెంలో స్థాపితమైన ఆయుర్వేద స్నాన [illegible] వైద్యశాలయందు జూలై నెలలో వైద్యసహాయమున చికిత్సగావింపబడిన వారి సంఖ్య [illegible] [illegible] పురుషులు, ౧౫౦౦ స్త్రీలు మరియు [illegible] శిశువులు-

…

పోలీసుఆజ్ఞ

హైదరాబాదు నగరంలో పోలీసుశాఖవారి ఆజ్ఞఈవిధంగా ౧౮ సెప్టెంబరు ప్రకటింపబడినది-

"ఒకవారము దినాలవరకు ఎవరున్నూ రాయి [illegible] కొట్టుకట్టియు ప్రమాదకారక వస్తువులను యెక్కువైన పాలలుకొనితక క్రిందపడి పోలీస్ఫ్ అధికారుల అనుమతి లేని బయటకుపోరాదు నవుమరియు కట్టకాటెపొవ్వము పెంచుకూడా సమూహాన్ని యుంచరాదు. ఈఆజ్ఞ నేటిదెర్కవైతే నుండి మొదలుకొని సుల్తానుబజారు పెద్దచావిడీవరకువర్తించును-మరియు కందస్వామి మార్కెటువరకుకూడా వర్తించును-

---

మొదటిపేజీ తరువాయి

దహనాలు! కాల్పులు!! విధ్వంసము!!!

కలకత్తా, అగస్టు ౧౮;—

ఈరోజు సాయంకాలం హౌరాపట్నమందలి కొన్ని సెంట్రలు అవెన్యూవద్ద ప్రజలగుంపులను అపజాలక పోలీసులు తుపాకులు కాల్చిరి. ఇదేరోజు మణిమార్కెటువద్ద రెండసార్లు తుపాకులు కాల్చిరి. కొంతమందికి గాయాలు తగిలినవి.

ఈరోజు ఉదయం ప్రజలు ట్రాములను నిరోధించిరి. చిత్తపూరురోడ్డులో ట్రాంట్రాలీ విధ్వంసం చేసిరి. టెలిఫోను తీగలు కోసివేసినారు. ఏ.ఆర్.పి.పెట్రోలువద్ద కొయ్యచట్రములకు నిప్పుపెట్టిరి. వారలో ఏ ట్రెంచులు ధ్వంసము చేసిరట. ఒక పోలీసులారీని కాలువకు నెట్టిరట. ఈ గలభాలో ఒకరు మందిగాయపడిరి. అందులో ఒకడు పోలీసు సార్జెంటు అరు.

౧౭ తేదీన ఒక బిహారీకిలో ట్రాంకార్లను ఆపి తగుల బెట్టిరి. మొత్తము నాలుగు ట్రాంకార్లు దగ్ధము అయినవి.

ఢిల్లీలో సమ్మె

అగస్టు ౧౮ ఉదయం ప్రభుత్వ కార్యాలయాల అధికారులు వెల్లడించిరి. కాని పెద్దపిండి మిల్లులు కట్టెలమిల్లులు రెండు ఇంకా పని చేయుటలేదు. ౧౫ తేదీనుంచి పనివారు పనికి రావటం లేదు.

అధికారుల ప్రకటనను బట్టి ఈరోజు వరకు ఈ అల్లరులలో ఢిల్లీలో ౩౦ మంది చనిపోయినట్లు ౧౫౦ మందికి గాయాలు తగిలినట్లును తెలియుచున్నది. వీరిలో పోలీసువారు కూడ కలరట.

లక్నోలో నిషేధాజ్ఞ

అగస్టు ౧౮ నుంచి ౧౮ రోజుల వరకు లక్నో మునిసిపల్ పరిమితులలో సభలు ఊరేగింపులు జరుపరాదని ౧౪౪ సెక్షను ప్రయోగించబడినది.

అలహాబాదులో నిషేధాజ్ఞ

నగరంలో అంతటను శాంతి కలిగినది. కర్ఫ్యూ ఉత్తరువులను బాగా అమలు జరుపుచున్నారు.

బొంబాయి

అగస్టు ౧౮ న నగర పరిస్థితులు ప్రశాంతంగా ఉన్నట్లు ప్రభుత్వ ప్రకటనవల్ల తెలియుచున్నది.

పూనాలో సాధారణ పరిస్థితులు కలిగినట్లు తెలియుచున్నది. దుకాణములు తెరచిరట.

ఖైరా జిల్లా డాకరులో గురువారం సాయంత్రము జరిగిన గలభాలో ఒక పోలీసును పెద్ద రాతి దెబ్బతగిలినందున అతడు చనిపోయినాడు. పోలీసులు లాఠీ ప్రయోగం చేసిరి. గుంపులను చెదరగొట్ట వలసివచ్చినది. పోలీసులు తుపాకులు పేల్చినారు. ఇద్దరు చచ్చిరి. పలువురు గాయపడిరి. శుక్రవారం కొంచెం శాంతపడినది.

సూరత్‌లో మామూలుస్థితి

దుకాణములు తెరచిరి. వాణిజ్యములు మామూలుగా సాగుచున్నవట.

రాజకోటలో పికెటింగు

౧౮ తేదీన ప్రజలు పికెటింగు చేసిరి. వారిని పోలీసులు చుట్టుముట్టిరి. అశ్వికదళమువారు ప్రజలను చెదరగొట్టిరి. ౩౦ మంది విద్యార్థులు అరెస్టు అయిరి. చాలామంది బడులుమానిరి.

అహమ్మదాబాదులో అల్లరి

౧౮ పగలు శాంతముగనే గడచినది. కాని టెలిగ్రాఫ్ తీగలను కోసివేసిరి. ౧౮ మంది అరెస్టయిరి.

జాతీయయుద్ధరంగ నాయకుడగు సేట్, శాంతిలాల్ మంగళదాసుగారు రాజీనామా నిచ్చిరి.

౧౭ తేదీ ఉదయం హాజరు కావలెనని పంజాబు మిల్లులు చేరలేదు.

బొంబాయిలోని దినపత్రిక (గుజరాతి) వందేమాతరం అను దానిని ఆపివేయుటకు దాని పాలకవర్గము వారు నిశ్చయించుకొనిరి. ఈ నెల ౧౫ తారీకునుండి దానిని ఆపివేసినట్లు తెలియుచున్నది.

మద్రాసు రాష్ట్రంలో రైళ్ళ అవస్థ

అగస్టు ౧౮ వ తేది రాత్రి మద్రాసునుండి బయలుదేరిన క్లైన్ వయిరడు బాంబు ప్రయాణీకులతో సమస్తి గాబయలుదేరెను. అది తిరుపూరువరకే వెళ్ళునని యు అప్టేషను దాటి టికెట్లు ఇవ్వ లేదనియు తెలియుచున్నది.

మద్రాసు రైలు లోని పాదనూరునుండి వెంగన లూరుకు పోవు గుడ్సుబండి గురువారం ఉదయం పట్టాలు తప్పి క్రిందకు పడిపోయినది.

బెజవాడ బందరు రైలులో నున్న ఉప్పులూరు అను స్టేషనుపై ౫౦ మంది గుంపుపడి దానిని తగుల బెట్టిరి. అది పూర్తిగా కాలిపోయెను.

౧౮ తేది బెజవాడనుంచి కల్లు చిన్న రైలులో గుంటూరు పక్కగల నంబూరు స్టేషనువద్ద రైలు పట్టాల క్రింది అడ్డు కర్రలు తీసివేయబడి యుండెను.

నెల్లూరులో నిషేధాజ్ఞ

౧౮ తారీకు రాత్రి పాఠశాలలు మూసి పెట్టుట, మునిసిపల్ భవనాలను నష్టపరచుట, పోలీసులపై ఉద్యోగులపై రాళ్ళువిసురుట మున్నగు కారణాలచే ౧౫ రోజుల వరకు ౧౪౪ సెక్షను అమలు చేసిరి.

నెల్లూరు టవును కాంగ్రెసు అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి ౧౮ తేది ఉదయం అరెస్టయి వెల్లూరుకు కొనిపోబడిరి.

కావలి

౧౮ తారీకు సాయంకాలము చెన్నపురినుండి బయలు దేరిన పూరి ప్యాసెంజరు, కలకత్తా మెయిలున్ను కావలి వద్ద నిలిచిపోయినట్లు వార్త.

కావలి స్టేషనుకు అవతల రైలుపట్టాల క్రింది అడ్డు కమ్ములు పీకి పారవేసినారు. అందుచే యీ బండ్లు ముందుకు సాగలేదు.

మైసూరుస్టేటు కాంగ్రెసులీడరుల అరెస్టులు

ఊటకాం, ౧౨ అగస్టు

మైసూరు కాంగ్రెసు నాయకుడగు కె. చెంగల్ రాయిరెడ్డి గారు ఈరోజు ప్రొద్దున అరెస్టు చేయబడిరి. మైసూరు కాంగ్రెసు సంఘ పక్షమున ఎ. జి. మ. పట్టాభిరామన్ గారు కోలారుజిల్లా కాంగ్రెసు సమితి అధ్యక్షుడగు సంపంగిరామయ్యగారు బి. టుల్. నారాయణస్వామి మరియు గంగురెడ్డి గారలు అరెస్టు చేయబడిరి.

నలుగురు కాంగ్రెసు నాయకులను మరియు భాధవస్త్రావిఠయము యుత్ — శ్రీ నేజకగుంట రామయ్య గారికిని కాంగ్రెసుకు సంబంధించిన పనులను చేయుటకూడదని ఆజ్ఞయివ్వబడినది. బహిరంగ సభలు ఊరేగింపులు హర్తాలులు మరియు ప్రదర్శనములు జిల్లాయందంతటను యేర్పరచబడినవి.

కొచ్చినులో వార్తల నిషేధము

కొచ్చిను, అగస్టు ౧౫

బహిరంగసభలు ౧౫ రోజులవరకు జరుపరాదని కొచ్చిను ప్రభుత్వము వారు తెలిపియుండిరి, కాని నిన్న టిరోజు కొచ్చినులో ఒక సభజరుగునని ప్రజలు చాలా ఉత్సాహముగ నుండిరి. పోలీసువారు బలాత్కారముగా జనసమూహమును చెదరగొట్టిరి.

అ. భా. కాంగ్రెసు వారు తీర్మానించిన ఉద్యమ విషయాలు, కొచ్చినులో ఏపత్రిక వారు కూడా ప్రచురించకూడదని కొచ్చిను ప్రభుత్వము వారు ప్రకటించినారు.

బెరిల్లీ విద్యార్థుల సమ్మె

బెరిల్లీ, అగస్టు ౧౧

బెరిల్లీ కాలేజి: విద్యార్థులు నిన్న సమ్మెకట్టినారు. వారు వీధులలో ప్రాకేరినారు. విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేసి ౨౫ గురిని అరెస్టు చేసినారు.

బొంబాయిలో నిర్బంధాలు

బొంబాయినగరములోను అహమ్మదాబాదు నగరములో పికెటింగు చేసినవారి ప్రభుత్వము బొంబాయిలో వారిని చేరనీయకుండ చేయబడుచున్నదని ఒక ఆజ్ఞయు దిగ్గంటలనుండి ఉదయం ౬ గంటలవరకు కొన్ని భాగాలలో తిరుగరాదనియు, కొన్ని భాగాలలో ఉండరాదనియు కొన్ని భాగాల సమీపములో తిరుగుచుండరాదనియు ఆజ్ఞలు చేయబడినవి.

తిరువాన్కూరు చర్య

తిరువాన్కూరు ప్రభుత్వము వారు అఖిలభారత కాంగ్రెసు కమిటీ కేరళ శాఖ కాంగ్రెసు సమితిని శాసనబాహ్యములుగా ప్రకటించినారు.

బెంగుళూరులో రేగింపు

బెంగుళూరులో ఆ మునిసిపాలిటీ ఉద్యోగులు విద్యార్థులు ఊరేగింపు ౫ — ౬౦ దిబాలీకలు ముందు కేటిలో నుండిరి. ఊరేగింపు ప్రభుత్వమువారి సెక్రెటేరియట్ ప్రక్కగా సెంట్రల్ కాలేజి కిరాధూమి దరకపోయి ఎక్కడివారక్కడికి వెళ్ళిపోయిరి.

కలకత్తాలో ౧౭ వ తారీకున ఒక గుంపు పోలీసు లారీపై రాళ్ళు రువ్వగా లాఠీప్రయోగము తమితేయబడెను. ఒక పోలీసు సార్జంటుకు గాయము అయ్యెను.

ప్రతాప్ పత్రిక ధరావత్తు

ఆక్రమణ

లాహోరులో ప్రతాప్ అనునుర్దూదినపత్రికయొక్క ౫ వేల, ౫౦౦ రూ. తరువాతిసంచికలలో ఉపశీర్షికలు (ప్రకటించబడిన కారణముచే ఆపత్రికవారు కట్టియున్న ౫౦౦౦ రూధరావత్తును పంజాబు ప్రభుత్వమువారు జప్తు చేసినారట. ఆపత్రిక ముద్రింపబడు ముద్రణాలయము వారు కట్టియుండిన రూ ౫౦౦౦ ధరావత్తును కూడా ప్రభుత్వమువారు జప్తు చేసినారు. ఆపత్రిక ప్రకటించిన ఒక ఉపశీర్షిక వార్త, శ్రీ సాయిబాబు లోని సర్ ఫిరోజ్ ఖాన్ నూన్ గారు కాంగ్రెసు ఉద్యమాన్ని ప్రారంభిమటకుముందే కాంగ్రెసు వారిని బంధించవలెనని సూచించినారనుట.

భారతదేశ స్థితిపై చైనా పత్రికల విచారము

చైనావార్తాపత్రికలు మొట్టమొదటిసారిగ మౌనాన్నిపరిత్యజించి భారతీయపరిస్థితిమీద పెద్దపెద్దశీర్షికలతో వ్యాసాలుప్రకటించినవి. విషమస్థితియంతటిపోవ్వనందుకు పత్రికలన్నీ ఏకగ్రీవముగా విచారము తెలుపుచున్నవి.

చైనాఅధికారవార్తాపత్రిక "సెంట్రల్ డెయిలీన్యూస్" ఈవిధంగావ్రాసినది:– "మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాంఆజాద్‌ల అరెస్టులవార్తలను మేము సంతాపముతో విన్నాము"

పలుకుబడిగల ఇండిపెండెంట్ స్వతంత్రవార్తాపత్రిక "టాకుంగ్‌పావ్" ఒకసంపాదకీయంలో ఇలా వ్రాసింది: "గాంధీగారిఅరెస్టు, ఇండియాలో అల్లరులు, రక్తపాతం ఇక్కడ అపారవిచారం కలిగించినవి... బ్రిటిష్‌ఇండియాలు రెండూ మామిత్రరాజ్యాలేఅందుచేత రాజీపడగాలనిమేము విజ్ఞాపనచేసితిమి. ఎవరిదితప్పు,అను విషయంమీద మేమునెట్టి అభిప్రాయాన్నీ ప్రకటించలేదు.

"ప్రస్తుతయుద్ధములో ముఖ్యాశయం మహాప్రపంచప్రతిఘటించుట. ఇది స్వాతంత్ర్యసమరము. ఈప్రతిఘటన జరుగనిచో ఈయుద్ధానికి అర్థమేలేదు. ఇండియా స్వాతంత్ర్యసమరము అన్నివిధాలా సంయుక్తరాజ్యాలయుద్ధాశయాలకుసరిపోవును. కాబట్టి ఎందుకునీవిషయాన్ని ప్రకటించకూడదో మాకు తెలియదు."

—

భారతదేశానికి పసఫిక్ చార్టర్

చైనామంత్రి సూచన

న్యూఢిల్లీలో చైనాప్రభుత్వపు లాజిస్టికశాఖ డైరెక్టరు గారు ఆగస్టు ౧౫వతేదీన మాట్లాడుచు భారతదేశానికిని, చైనాకును, బర్మాకును, కొరియాకును వాటిభవిష్యత్తునుగురించి విశ్వాసముకలిగించు పసిఫిక్ చార్టరును ఒకదానినిప్రకటించుటఇప్పుడుప్రయోజనకారిగ నుండవచ్చునన్నారు. చైనీయప్రభుత్వము బ్రిటనుకుమిత్రమనియూ, చైనీయప్రజలకు భారతీయప్రజలయెడ మైత్రిగలదనియు వారుచెప్పిరి. ఇప్పటికైనను స్థితిని బాగుచేయుటకుఏదోయొక పద్ధతిసాధ్యముగాక పోదనిరి. చైనాచేయగలిగిన దేదేనియున్నచో సంతోషముగ చేయగలదనిరి. ఇపుడుభారతదేశములోఅల్లరివల్ల చైనాకు భారతదేశముమీదుగా యుద్ధసామగ్రిసరఫరాలు రాకపోవచ్చుననిరి. భారతదేశానికి చైనీయవిద్యాశాఖవారి ప్రతినిధులు కొందరు పోయెదరని త్సయూన్గ గారు చెప్పినారు.

—

పెద్ద దేశనాయకులకు అంధకారము

కె. యం. మున్షీ గారు తమ సంపాదకత్వమున ప్రకటితమగుచున్న "సోషల్ వెల్ఫేర్" అను పత్రికయొక్క ఆగస్టు౧౫వతేది వారిసంచికలో ఇప్పుడు గాంధిమహాత్మునికిని ఇతరముఖ్య నాయకులకును దేశములోనిఏక్కడి సమాచారముగాని తెలియకుండచేయుచున్నవిషయమై ఆక్షేపణ తెల్పుచున్నారు. గాంధిమహాత్ముడును కాంగ్రెసుకార్యసమితి సభ్యులును ఇట్టిఅంధకారస్థితిలో నుంచబడియున్నారట. అసఫ్ అలీగారిసతి తనభర్తగారి సమాచారమునడుగగా అధికారులు తెలుపనిరాకరించిరట. అహ్మదాబాదు వ్రాయగలిగిన లేఖలను బొంబాయి ప్రభుత్వముద్వారాపంపించుకొనవచ్చునని చెప్పిరట.

—

అమెరీగారి రెండు బ్రాడ్‌కాస్టులు

అమెరికావారు ఆగస్టు౧౪తేది బ్రిటీషుసామ్రాజ్యానికై ఒకబ్రాడ్‌కాస్టు బ్రిటనుకుగాను ఒక బ్రాడ్‌కాస్టు చేసిరి. రెండవదానిలో వారు కాంగ్రెసువాదమును గెలుచునో అని ఇపుడు ఇండియాలోతప్ప బ్రిటను, అమెరికా, చైనా,ఇండియాలో ... పెన్ను మూతపోటుననిరి.

—

ముసల్మానులకు స్వయం నిర్ణయపు హక్కు

కాంగ్రెసుకు సమ్మతమే

ముసల్మానులకు స్వయంనిర్ణయపుహక్కును అనగాముసల్మానులుతమకిష్టమైనచో తక్కిన భారతదేశమునుండి విడిపోవుటకు హక్కునొసగుటకుసమ్మతిననుమతించు ఒకతీర్మానమును మౌలానాహుస్సేన్‌అహమదుగారు అఖిలభారత కాంగ్రెసుపరిషత్తుయొక్క బొంబాయి సమావేశములో ప్రతిపాదింపదలచియుండిరి. కాని కాలముచాలినంతలేనందువల్ల దానినిఅసమావేశములో ప్రతిపాదించుటకు లేకపోయినది. అతీర్మానమునుగురించి 'ఓరియంట్ ప్రెస్' అను వార్తావ్యాపారసంస్థయొక్క ప్రతినిధిఅడుగగా రహిమాన్ గారుఆగస్టు౧౧వతేదిన ఇట్లుచెప్పిరి. "భారతదేశపుయూనియనునుండి రాష్ట్రములు విడిపోవుటకుహక్కునిచ్చు కాంగ్రెసుకార్యసమితివారి ఢిల్లీ సమావేశపునిర్ణయముయిప్పటికిని చెల్లుబడిలోనే యున్నదనియు, అలహాబాదులో అఖిలభారత కాంగ్రెసుపరిషత్తువారామోదించిన, జగత్ నారాయణ్‌లాల్ గారితీర్మానమువల్ల ఢిల్లీతీర్మానమునకట్టిబాధగానిలేదనియు కాంగ్రెసు అధ్యక్షుడగు మౌలానాఅబుల్ కలాంఆజాదు గారు ఇదివరకేనిర్ణయమును చేసినారు. పండిత జవహర్లాలు నెహ్రూ గారుకూడ అంగీకరించినారు. కాబట్టి ముసల్మానులకుస్వయంనిర్ణయపుహక్కుగలదను సిద్ధాంతము కాంగ్రెసుఅధ్యక్షునిచేతను బొంబాయిలోఅఖిలభారతకాంగ్రెసుకమిటీచేతను ఒప్పుకొనబడినది. ఇపుడుజిన్నా గారుమొగ్గి, వెంటనే హిందూముసల్మానుసమస్యను పరిష్కరించుటవిధి. వారికప్పించుకొనితిరుగుయుక్తివిధానము దేశమునకుగాని ముసల్మానులకుగాని లాభకరము గాదు."

—

కాంగ్రెసు తీర్మానము అమెరికా, చైనా ప్రతినిధుల కంద జేయబడుట

అఖిలభారత కాంగ్రెసుపరిషత్తువారు బొంబాయిలో చేసిన తీర్మానముయొక్క ప్రతులు ఆగస్టు౧౧వతేదిన క్రొత్తఢిల్లీలోని అమెరికను కమిషనరుకును చైనీయకమిషనరుకును అందజేయబడినవి. వాటినికాంగ్రెసుప్రధాన కార్యదర్శియగు కృపలానిగారిసతిపంపినది. వాటివెంటఒక లేఖనుచేర్చినది. అందులోఆమెకాంగ్రెసుఅధ్యక్షుడును నాయకులునుఅరెస్టుఅగుటవల్ల తాను అతీర్మానమును అధ్యక్షునిలేఖతోసహా పంపించవలసివచ్చినదనియు అలేఖనుఅమెరికా అధ్యక్షుడగురూజ్వెల్టు గారికిని, చైనా నియంతయగు చియాంగ్‌కైషేక్ గారికిని పంపించవలసినదనియు. కృపలాని గారిసతి సుచేతాదేవిగారినది, కాంగ్రెసుఅధ్యక్షునియొక్కయు కాంగ్రెసు కార్యసమితియొక్కయు కోరికప్రకారముగానిట్లుచేసితినని సుచేతాదేవి తనలేఖలో తెల్పినది.

—

బొంబాయిగవర్నరు హెచ్చరిక

బొంబాయి గవర్నరుగారు ఆగస్టు ౧౫వ తేదిన బొంబాయిప్రజలకు ఒక హెచ్చరికను రేడియోలోచేసినారు, అందులోవారు బొంబాయినగరంలోమూడుకోజులనుండి జరుగుచున్న అల్లరులు కొన్నిచోట్లమాత్రమే, కొందరిచేతమాత్రమే చేయబడుచున్నవని చెప్పినారు. ఈ అల్లరులనణచ ప్రభుత్వముతామనుకొనినదానిని కదలకఉండనిగవర్నరుగారు చెప్పినారు అందుచే అల్లరులు కలిగెడిఫలితమంతయు ప్రజలకు బాధమాత్రమేయనినారు. ప్రభుత్వమువారు ఈఅల్లరులనుసాగనీయరనుచు గవర్నరుగారు బొంబాయినగరపు ఉత్తరభాగమందు గిర్గాం, భూలేశ్వరులలోను, దాదర్ పరేల్, మాటుంగాలలోను సంచరించియూ, సామాన్యముగ నగరమంతటనుపోలీసులును సైనికులునుఅవసరమైనచోటనే కనిపించునట్టు చర్యలను తీసికొనగలరనియూ, సాధారణప్రజలు ఈఅల్లరులు జరిగినచోటనే ప్రజలకు తెలుపవలెననియు చెప్పినారు.

ఒరిస్సా ఎన్నికలలో కాంగ్రెసు విజయము

కాని ప్రయోజనమో?

ఓరిస్సారాష్ట్రశాసనసభకు అసెంబ్లిలో జయపూర్ ప్రాంతానికి ప్రతినిధిగా నుండదలచినవారిస్థానముఖాళీయైయుండుటచే క్రొత్తవారిని ఎన్నుకొనుటకై జరిగినఎన్నికలలో కాంగ్రెసు పక్షముచేనిలుపబడిన సదాశివ మహాపాత్ర పట్నాయక్ గారికి ౭,౫౫౨ ఓట్లువచ్చి వారుగెలిచినట్లుప్రకటితమైనది. వారిప్రతిస్పర్థులను ఇప్పటి మంత్రివర్గపక్షమువారైన గోవర్ధన దాసు గారికి ౩,౬౧౯ ఓట్లుమాత్రమేవచ్చినవి. పోటీచేసినమరొకరగు అమూల్యకృష్ణరాయ్ గారికి ౩౫౧ ఓట్లువచ్చినవి. ఈఓడినయిద్దరును కట్టినజమానతు మొత్తములు వారలకుయియ్యబడవు.

పట్నాయక్ గారు గెలిచి ప్రయోజనమేమి? వారికివచ్చినఓటులను లెక్కించుపనిపూర్తిగాకముందేవారుఅరెస్టుచేయబడిరి.

—

౧౫ రోజుల నిరశనదీక్ష

యుద్ధమునిషిద్ధముకాని కార్బెట్ బిషప్ అను తెల్లఏండ్ల నయంత్రిగల ప్రసిద్ధకాలవ్యాపారి గు అమెరికన జాతీయుడుతనప్రసిద్ధకాలవ్యాపారమును సాగించుటకు కావలసిన పరిష్కారములను చేసికొనుటకై అనుమతినిరాకరించినారని అలిగి ౧౫రోజులు నిరశనదీక్షసాగించిరి. అది ఆగస్టు౧౩వతేదిన ముగిసినది. వైద్యులు వారినిపరీక్షించి వారిస్థితిఇంకను బాగున్నదని తెలిపినారు. మిలిటరీఅధికారులు తాము బిషప్ గారికివ్యాపారములనుపరిష్కరించుకొనుటకు తగినంత వ్యవధియుండునట్లు నోటీసునిచ్చితిమని తమచర్యను సమర్థించుకొనుచున్నారు.

—

విద్యాభివృద్ధికి మహాకాళీ మంత్రం

కాళిదాసుజన్మతః మూఢుడైనప్పటికి ఈకాళీమంత్రోపదేశముచే గొప్పవాడైనాడు. విద్యార్థులు మేముపదేశించెడి మంత్రమును జపించినచో ఎంత మందమతులైనను అద్భుతమేధాశక్తి ఏకసంధాగ్రాహిత్వము వాక్పటిమకల్గి గొప్పవిద్యావంతులై ఎంతకఠినపరీక్షలయందైనను ఉత్తీర్ణులగుటయేగాక గొప్ప ఉద్యోగములను పొందెదరు, కాళిదాసాదులందరు యీమంత్రోపాసనచేతనే గొప్పవారగుటకు కారణము. ఉపదేశకట్నం మూడ్రూపాయలు ఖర్చుకాదు

దాసరిపురుగుకు మంత్రోదకం

మేముపంపే మంత్రోదకం 2 కడవలనీళ్ళలో కలిపి చెట్లపైచల్లితే దాసరిపురుగులు ఒకరోజులో నాశనమగును. చెట్లు బాగుండును. రూ 2 ల సీసావి. పి. 0-8-0

గత్తర, కలరాకు మంత్రోదకం

మేముపంపే మహాకాళీ మంత్రోదకం లో పలికమ్ముకొన్న ప్రతివారుకూడా గత్తరబాధ తగ్గి జీవించిరి. గత్తర సోకినవెంటనే పుచ్చుకొవలెను. కనుక ముందుగా దగ్గరుంచుకొవలెను. 1 సీసా రూ 2వి. పి. 0-8-0

☞ ఈకట్నంసొమ్ము యావ్వంతంగా ... ఆదాయంతో మహాకాళీ ఈశ్వరాలయము కట్టించుచున్నారు, జవాబుకు బిళ్ళ పంపవలెను.

మహాకాళీ దేవతా మంత్రాలయము

మలకపేట 252 బి. హైదరాబాదు

మహాత్ముని ఉపవాసమును గురించి బొంబాయిలో అభిప్రాయము

గాంధిమహాత్ముడు ఇప్పుడుబంధములోనుండియే ఉపవాసమును ప్రారంభించవచ్చునని బొంబాయిలో రాజకీయములను గురించి చర్చించువారలనుకొనుచున్నట్లు "హిందూ" పత్రికయొక్క బొంబాయివిలేఖరి అగస్టు౧౬ తేదీన ఆపత్రికకుపంపినవార్తలో తెలిపినారు. గాంధిమహాత్ముడు తనవిషయమై కాంగ్రెసు కార్యసమితివారి అభిప్రాయమును కోరగా వారలుసమ్మతించలేదట. కాని గాంధిగారునిర్ణయమును తిరుగుబడి[illegible] చేయవలెననియు, సమిష్టి ఉద్యమము ప్రారంభించబడినతర్వాత్ సరియైనపద్ధతిలో నడచుచు ప్రజలు స్వాతంత్ర్యముసంపాదించవలెనని శ్రద్ధగలిగియున్నచో తాము చిరకాలదీక్ష వహించవలెనట [illegible] చెప్పిరట—"ఉద్యమము [illegible]" అని గాంధిగారు [illegible]

[illegible]

బ్రిటిషు లేబర్ పార్టీకి కాలప్పగారి జవాబు

[illegible]

పనామాకు కొన్ని ప్రదానములు

[illegible]

హిందూమహాసముద్రంలో శత్రుజలాంతర్గాములు

[illegible]

అమెరికా యుద్ధసామగ్రుల ఉత్పత్తితగ్గుట

[illegible]

పత్రికలలో శీర్షికలకు కూడ నిర్బంధాలు

సంయుక్తరాష్ట్రప్రభుత్వచర్య

[illegible]

ఇరాను క్రొత్తప్రధానిలో విశ్వాస ప్రకటన

[illegible]

బొలివియాకు అమెరికావారి మిలిటరీ రాయబారులు

[illegible]

అమెరికాకు పెట్రోలు తగుట

[illegible]

చందా వివరాలు
సంగరము చందా 6 హాలీ రూపాయిలు
ఆరునెలలకు ,, 3-10-0 ,,
బ్రిటిషిండియాలో సంగ చందా 6 కల్దారు
విడిప్రతిక 0-1-9
పాతపత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions

Best Medium For Advertisement

Volu 17 — No 31 | Published on every Monday and Thursday — Hyderabad Dn. | 20—8—1942

యుద్ధవార్తలు

మొదటిపేజీ తరువాయి

కోలాలకుండి అమెరికా సంయుక్త రాష్ట్రముల వారి విమానములు ఆస్ట్రేలియాకు ఉత్తరముగా నుండు జపానువార్ని దురిమీదను సముద్రమార్గముల మీదను ప్రచండముగ దాడులను చేయుచున్నవి. ఆస్ట్రేలియా మిత్రమండలి వారి విమానములు న్యూ బ్రిటను సముద్ర తీరముపైన జపానీయసేనలకు సామగ్రి అను గొనిపోవుచుండే కొన్ని నౌకలపై దెబ్బలను తీసినట్లు ఆగస్టు 17 తేదీన ఒకవార్త వచ్చినది.

అల్యూషియన్ దీవులపై దాడి

ఆగస్టు 7 వ తేదీన అమెరికా వారి విమానములు కిస్కా రేవునందు అల్యూషియన్ దీవులలోనికి [illegible] జపానీయ నౌకలపై దెబ్బలను వేయుటవల్ల జపానీయ డిస్ట్రాయరు నౌకయొకటి తగలబడి మునిగిపోయెను. రెండు డిస్ట్రాయరులు చెడిపోయెను. అల్యూషియన్ యుద్ధప్రారంభము నుండి అక్కడ జపానీయ యుద్ధనౌకలు, రవాణా నౌకలు అమెరికను దెబ్బలచే మునిగిపోయినవి.

మధ్య ప్రాచ్యము

మధ్యప్రాచ్యములో ఈజిప్టులోను ఆఫ్రికాలో జర్మనుసేనలస్థానముల పై బ్రిటిషువిమానముల దాడులు ఆగస్టు 13, 14, 15 తేదీలలో చాల విధ్వంసము గావించినవి. బ్రిటిషువారి విమానాలతో కూడ దక్షిణాఫ్రికావారి విమానాలను ఆస్ట్రేలియా వారి విమానాలను కూడ పాల్గొనినవి.

తూర్పు మధ్యధరా సముద్రములో ఇటలీ వారి [illegible] పై ఆగస్టు 12 వ తేదీ ప్రథమముననే బ్రిటిషునౌకాదళము పెద్దదెబ్బలను వేసినది. దీనిని ఇటాలీయులు ఈ బోటు నౌకల మూల స్థానముగా నుపయోగించుకొనుచున్నారు.

మాల్టాకు ఇటీవల బ్రిటిషువారు చాలా పైటర్ విమానాలను యుద్ధసామగ్రులను చేర్చినారు. వీటిని గొనిపోవుచుండిన నౌకలను మాల్టాను చేరకుండ ధ్వంసము చేయుటకై జర్మనులు, ఇటాలియనులు ప్రయత్నించినవి. అందుపై మధ్యధరా సముద్రములో జర్మను నౌకలపై బ్రిటిషు నౌకలు దెబ్బలు తీయవలసివచ్చినది. ఇందులో బ్రిటిషువిమానాలు కూడ తోడ్పడినవి. ఈ పోరాటములో బ్రిటిషువారి దెబ్బలవల్ల నమ్మకముగా ఒక జర్మను యూబోటు సముద్రములో మునిగిపోయినట్లును ఇంకొకటి బహుశా మునిగియుండినట్లును బ్రిటిషు వారు ప్రకటించినారు. బ్రిటిషువారిది "ఈగిల్" అను పేరుగల విమానవాహక నౌకయొకటి 'మాంచెస్టర్' అను క్రూయిజరునౌకయొకటి సముద్రములో మునిగిపోయినవట. బ్రిటిషువారికి చాలనష్టము అను కలిగించితిమని జర్మనులు ప్రకటించిరి.

రష్యా

రష్యా స్టాలిన్‌గ్రాడును పట్టుకొనుటకై ప్రోవుచున్న జర్మనుసేనలు దాటికాగలేక రష్యావారి సేనలు ప్రతిఘటన చేయుచునే వెనుకకు పోవుచున్నవి. కాకసస్ ప్రాంతపు వాయువ్యభాగమందు క్యూబన్ ప్రాంతములో క్రాస్నోడరు భాగములోను వాల్గానది కాస్పియన్ సముద్రముతో కలియుచోటునుండు ఆస్ట్రాఖాన్ అనురేవుపైపునకు సేవనదీతీరమున కొటెల్నికోవో వద్దను జర్మనుసేనలదాటికి రష్యనుసేనలు వెనుకకు పోవలసివచ్చినది. క్లెట్స్కాయాకు ఆగ్నేయదిశలో జర్మనుసేనలు రష్యను శ్రేణులను భేదించినవి. ప్రధానముగా కేకస్ రైలుబాటపై చెర్కెస్కు 20 మైళ్ళ తూర్పున, గ్రోజ్నీకి మయికొపునకు 15 మైళ్ళ దూరమున మినరాల్నివోడీ ప్రాంతములో రష్యనులు వెనుకకుపోవలసివచ్చెను. వీటిఅన్నిటికంటె ముఖ్యమైన విశేషమేమనగా మైకాప్ చమురుగనుల ప్రాంతమును రష్యనులు వదలిపెట్టి పోవలసివచ్చినది. అచటి చమురుగనుల సంబంధమైన యంత్రములనుకూడా తీసికొనిపోయినారు. గనులను ధ్వంసముచేసి తిరిగిపోయినారు. డోనునదిపడమటిగట్టున జర్మనులు స్వాధీనముగా నుండు రష్యనుసేనలపై దెబ్బ వేయుచున్నారు. స్టాలిన్‌గ్రాడుకు మైలుకిరికలో జర్మనులు దాటికోలేకగ్గినది వోరోనెజ్ రంగంలో రష్యనులే పైచేయిగా నున్నది.

మాస్కో రంగములో బ్రిటాన్స్కు పైపుం యుద్ధము జరుగుచున్నది. రుజెవ్ పైపు రష్యనులు జర్మనుస్థానాలలో మారినారు.

ఇటలీలో ఫాసిస్టుపార్టీశుద్ధి కర్మ

ఇటలీ ఫాసిస్టుపార్టీ సభ్యుల పట్టికనుండి 2000మంది ఫాసిస్టు సిద్ధాంతములందు సరియైన విశ్వాసములేనివారిని కారణముచే ముస్సోలిని గారిచే తొలగించబడినారు.

దేశాంతరములందును భారతదేశమందు వివిధ ప్రాంతములందును
పనిచేయుచున్న సైనికులకు "క్రిస్మస్ అండ్ న్యూఇయర్ బహుమతుల" పెట్టెకై

విజ్ఞప్తి

క్రిస్మస్ పండుగయు, సంవత్సరాదియు సమీపించుచున్నవి. ఇవి మిత్రులు పరస్పరజ్ఞాపకార్థము బహుమతులిచ్చుకొను తరుణములు. ఇట్టిసమయమున తమఇండ్లను, కుటుంబములకును దూరముగా మనభద్రతకై తమ సర్వస్వమును ధారపోసి ప్రాణములనొడ్డి పోరాడుచున్న సైనికులపైపునకు మనభావములు మరలుచున్నవి. వీరు అంతిమవిజయముపొంది [illegible] ప్రపంచమున మానవులు సుఖముగా నుండుటకై పోరాడుచున్నారు.

మధ్యప్రాచ్యరంగములందును, ఇరాక్ ఇరాన్ దేశములందును, ఇండియాయందును పనిచేయుచున్న ప్రతిసైనికునకును ఒక్కొక్క "క్రిస్మస్ అండ్ న్యూఇయర్ బహుమతి"ని పంపుఉద్దేశ్యముతో ఒక అఖిలభారతప్రణాళిక తయారైనది. సైనికులకొరకు ఎంచిన బహుమతులను, తినుబండములను గల ప్రత్యేక పెట్టెలు తయారుచేయబడును.

పదేసిరూపాయల మొత్తముగాని, దానిగుణ్యమైన మొత్తమునుగాని ఈ క్రిస్మస్ బహుమతుల నిధికి విరాళములుగా ఇవ్వవలసినదని మేము విజ్ఞప్తిచేయుచున్నాము. మా యీవిజ్ఞప్తి, పత్రికాముఖముగా [illegible] చేయుదుమని ఆశించుచున్నాము. పెట్టెలను గొలుసు వరుసగా ఈపెట్టెలు [illegible] ఆరంభించుటకై మా విజ్ఞప్తి యాదరింపబడునని ఆశించుచున్నాము.

[Signature]

Mr. Graney.

దేశాంతరములందును భారతదేశమందు వివిధ ప్రాంతములందును పనిచేయుచున్న సైనికులకు "క్రిస్మస్ న్యూఇయర్ బహుమతులు"

తమ స్నేహితులకు క్రిస్మస్ కార్డులను, బహుమతులను పంపుటమానీ ఈ రేమేక మాత్రము అట్టిమిగిలిన మొత్తమును సిపాయీల కొరకు ఏర్పడిన "క్రిస్మస్, న్యూఇయర్ బహుమతుల నిధి"కి ఇవ్వవలసిందిగా ప్రజలు కోరబడుచున్నారు.

చందా ఇచ్చువారు తమ రు. 10 బి. జి. లేక హాలీ (లేక హామైనుర్యముగుఎంతైనను సరే) చందాను చెక్కు మూలముగా గాని, నగదుమూలముగా గాని, మనియార్డరు మూలముగా గాని ఈ క్రింది చిరునామాకు పంపవలెను [దీనికి ఒక రశీదు ఇవ్వబడును]:—

ఆనరరీ ట్రెజరర్,
"1942 క్రిస్మస్, న్యూఇయర్ గిఫ్ట్ ఫండ్,"
పైనాన్సు ఆఫీసు లోపలనున్న టెంపొరరీ ఆఫీసు,
సైఫాబాద్ రోడ్డు (హైదరాబాదు దక్కన్)

ఆనరరీ సెక్రటరీ,
ది రెడ్ క్రాస్,
కె. ఇ. ఎమ్. హాస్పిటాల్, సికింద్రాబాద్

ప్రతి పదిరూపాయల చందాకును చందాఇచ్చిన వ్యక్తి తన సంతకమును, చిరునామాయును గల 6" × 4" కంటె పెద్దది గాని ఒక కాగితపుముక్కను పంపించవలెను. ఈవిధముగ కమిటీవారు ప్రతిపెట్టెయందును ఉంచుటకు ఏర్పడిన ఒక కార్డుపై అతనుదుగు దీనిపై వివిధభాషలలో సైనికులకొరకు చందా ఇచ్చువారి శుభాశయములు, శుభాశీస్సులు నుండును. ఎట్టికాగితమైనను పరవాలేదు. కాని ప్రత్యేకముగ ఇంటుకొరకు అచ్చొత్తినవి, ఫ్యాన్సీవి యందును, [illegible], సినిమాలు మొదలైన ప్రకటనములలోను అభించును.

పదిరూపాయలకంటె తక్కువచందా ఇవ్వగోరువారు తమ స్నేహితులతో కలిసి పదిరూపాయలు పూర్తిచేసుకొనవలెను.

ఆఫీసులు, క్లబ్బులు, పాఠశాలలు, కాలేజీలు, విద్యాలయాలు మున్నగుసంస్థలు ఒకరివి చందాలుకనూలుచేసి పంపుటకై ఎన్నుకొనినచో కాంక్ష్యయము, కష్టము తప్పును. (ప్రతి పదిరూపాయలచందాతోడను చందాదారునిసంతకము చిరునామాగల స్లిప్పు లుంచుట మాత్రము మరవగూడదు]

హైదరాబాదు, సికింద్రాబాదు స్త్రీల ఒక కమిటీవారు ఈబహుమతులనుకొని, ప్యాకింగుచేసి పంపుదురు. (ఏ ఏవస్తువులు బహుమతులుగా కొనబడినవో పత్రికలలో ప్రకటింపబడును.)

6 6.00 మంది సైనికులకొరకు 220 బహుమతులపెట్టుపంపవలెనని ఆశింపబడుచున్నది.

ది ఆనరరీ ట్రెజరర్,
"1942 క్రిస్మస్ అండ్ న్యూఇయర్ గిఫ్ట్సు ఫండు,"
పైనాన్సు ఆఫీసు,

ఇందుతో చేసు { చెక్కు, నగదు, మనియార్డరు మూలముగా } రు...... సైనికుల కొరకు ...క్రిస్మస్ అండ్ న్యూఇయర్ బహుమతిపెట్టెకై పంపుచున్నాను

చిరునామా ______

పేరు ______

______

చందాదారుడు:

చిరునామా ______

పేరు ______

______

దీనికొరకు ప్రత్యేకముగ తయారు చేయబడిన క్రిస్మస్ అండ్ న్యూఇయర్ కార్డుపై ఇది అతికించబడును. దీనిపై చార్మినార్ యొక్క చిత్రమును ఈక్రింది మాటలు వివిధ భాషలలో నుండును,

"శుభమస్తు, మీకు శాశీస్సులు"

బర్మా గవర్నరు

బర్మాగవర్నరుగారగు సర్ రెజినాల్డు డోర్మన్ స్మిత్ గారు బర్మాలోపస్థితి నివరించి బ్రిటిషు ప్రభుత్వమునకుని తెలించి ఇప్పుడుతిరిగి తమకార్యములను స్వీకరించుటకై ఆగస్టు 18వతేదీన లండనునుండి బయలుదేరినారు

శ్రీబిరారుయువరాణి నగరసంరక్షణ మహిళాదళము

బుల్లెటిన్ నెం. 35

ఆడ్వాన్సు ఫస్టుఎడ్ ఉపన్యాసములు: ఇంగ్లీషులో వై. డబ్లియు సి ఏ లో బుధవారం, శుక్రవారం సాయంకాలం 5-30 గంటలకు ఉపన్యాసకురాలు: డాక్టర్ షా మొదటిఉపన్యాసము ఆగస్టు 19వ తేదీ.

ఏ. ఆర్-పి. అడ్వాన్సు కోర్సు, ప్రథమచికిత్స, నర్సింగు. నేర్చుకోగోరిన వారు ఆర్గనైజింగు ఆఫీసరు, సి. డి సి. ఆఫీసు, సైఫాబాదుఅని వ్రాయవలెను, దానితో తమపూర్తి అడ్రసు, వారు ఏ భాషలో నేర్చుకొనగోరినదియు వ్రాయవలెను.

బుల్లెటిన్ నెం. 36

ఇకముందు మహిళాదళ కార్యాలయము ఉదయం 10 గంటలుమొదలు సాయంకాలం 5 గంటలవరకు తెరచియుంచబడును.

దళముయొక్క బులెటెన్లు ఇప్పుడు వారమునకొకమారు మాత్రము ప్రకటింపబడును. ఈబులెటిన్లను చూచుచుండవలెననియు, దళముయొక్క కార్యక్రమము ఈబులెటెనులద్వారా ప్రకటింపబడుచుండుననియు సభ్యురాండ్రు హెచ్చరింపబడుచున్నారు. వివరములుకావలసిన వారీక్రింది పతాకువ్రాయుడు: విమెన్స్ కోర్, ఏ. ఆర్. పి. ఆఫీసు, సైఫాబాదు

సౌదీఅరేబియా, కోవీటుల ఒడంబడిక

కోవీటుషేకు గారి పక్షమున బ్రిటిషుప్రభుత్వమువారు సౌదీఅరేబియా ప్రభుత్వమువారును ఏప్రిలు 20వతేదీన జెడ్డాలో పరస్పరము మిత్రభావముతో మెలగుచు అల్లరులకు అవకాశములు కలుగకుండ జూచుకొనుచుండగలమను ఒడంబడికపత్రముపై సంతకములను పెట్టినారు.

హంగరీకి హిట్లరుఆశ

హంగరీవారు రష్యాలో యుద్ధముచేయుచున్న జర్మనుసేనలకు సైనికసహాయమును పంపించుచో స్లావాకియాను హంగరీకిచ్చెదమని హిట్లరు ఒక ఆశపెట్టినాడట

విషీపక్షమునుండిడీగాలుపక్షానికిమార్పు

విషీప్రభుత్వమువారి ఫ్రెంచిదీవులగు మార్టిని కలోనుండి 30మంది ఫ్రెంచివారలు డీగాలుగారి పక్షమునచేరుటకై సెయింట్ టోడొమినికో, ఇ యింటోలాయీ అను బ్రిటిషుదీవులలో చేరినారట

ఫ్రాన్సులో విపరీతములైన అరెస్టులు

ఫ్రాన్సులో లవల్ గారి అధికారమునకు ప్రతికూలమైనవున్న వారలసంఖ్య ఎక్కువగుచుండుటచే అట్టివారలను ఎక్కడబట్టినక్కడ అరెస్టుచేయుటకు లవల్ గారు ఆజ్ఞనొసగినారు.

అమెరికాలో శత్రుదేశీయుల అరెస్టు

అమెరికాలో న్యూయార్కు నగరంలో ఆగస్టు 12వతేదీరాత్రి 12వతేదీనా దుదయము 11మంది జర్మనుపక్షదేశముల వారలు అరెస్టుచేయబడినారు. వీరలవద్ద జర్మనుపక్షమున ప్రచారము సాగించుటకు వలయు కరపత్రాలు, రేడియో సెట్లు మాత్రమేగాక విధ్వంసచర్యలను జరుపుటకు వలసినటువంటి పాకులు, వాటిమందుసామగ్రికూడ యుండెనట

Printed and Published by G. Ramakrishna Reddi at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy [illegible]